# హైదరాబాద్ పల్స్

జాతీయ తెలుగు దినపత్రిక

దేశం ముఖ్యం.... దేశ ప్రజల భద్రత ముఖ్యం.... మతం కాదు...

epaper.hyderabadpulsenews.in








సీఈఓ : కె నవీన్ కుమార్ | ఎడిటర్: డా. రాహుల్ కుమార్ | సంపుటి: 03 | సంచిక : 218 | పేజీలు : 08 | మంగళవారం | 18-08-2026 | వెల :4/-


SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD, SANGAREDDY, WARANGAL, MANCHIRYAL, VIJAYWADA, GUNTUR, KURNOOL, TIRUPATI, KADAPA, BENGALURU, MUMBAI, CHENNAI, DELHI.




2

## భారీ కుట్ర భగ్నం

- స్వాతంత్ర్య దినోత్సవానికి ముందే భారీ కుట్ర భగ్నం: అమిత్ షా
- ఐఎస్ఐ అండతో పనిచేస్తున్న షాజాద్ భట్టి ఉగ్ర నెట్‌వర్క్‌ను ధ్వంసం చేశామన్న అమిత్ షా
- స్వాతంత్ర్య దినోత్సవానికి ముందే దాడుల కుట్రను భగ్నం చేశామన్న అమిత్ షా
- 14 రాష్ట్రాల్లో విస్తృతంగా ఆపరేషన్లు.. 200 మందికి పైగా అరెస్ట్



# విద్య,వైద్యాన్ని ప్రాధాన్యతగా తీసుకున్నాం

- విద్య,వైద్యాన్ని ప్రాధాన్యతగా తీసుకున్నామన్న సీఎం రేవంత్ రెడ్డి
- 2027 డిసెంబర్ లోపు ఉస్మానియా,మిగిలిన టిమ్స్ ఆస్పత్రులు పూర్తి చేస్తాం : సీఎం రేవంత్
- సనత్ నగర్ టిమ్స్‌ను ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- కార్పొరేట్ ఆస్పత్రులకు తీసిపోని విధంగా ప్రభుత్వ ఆస్పత్రులను నిర్వహిస్తామని హామీ
- అన్ని ఆస్పత్రులు పూర్తయితే 10 వేల పడకలు అందుబాటులోకి వస్తాయని అంచనా

2

**హైదరాబాద్ పల్స్,హైదరాబాద్**

కార్పొరేట్ ఆస్పత్రులకు ధీటుగా ఉస్మానియా, టిమ్స్, వరంగల్ ఆస్పత్రులను తీర్చిదిద్ది పేదలకు వైద్యసేవలు అందిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజాపాలన వచ్చాక విద్య, వైద్యాన్ని ప్రాధాన్యతగా తీసుకున్నామని సీఎం తెలిపారు. విద్యలో అనేక నూతన విధానాలను తీసుకొచ్చామని వివరించారు. పేదల వైద్యాన్ని తమ బాధ్యతగా భావిస్తున్నామని స్పష్టం చేశారువిద్య, వైద్యంపై చేసే వ్యయాన్ని పెట్టుబడిగా భావిస్తున్నామన్నారు. ప్రపంచంలోనే ఎక్కువ ఉపాధి అవకాశాలు మన విద్యార్థులకు వచ్చేలా చర్యలు చేపట్టామన్నారు. సనత్‌నగర్‌లోని మర్రి చెన్నారెడ్డి టిమ్స్ ఆస్పత్రిని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడారు.

**2027 డిసెంబర్‌లోపు ఉస్మానియా ఆస్పత్రి నిర్మాణం**

ప్రైవేటు వైద్యం ఈ రోజుల్లో అత్యంత ఖరీదు వ్యవహారంగా మారిందని రేవంత్ రెడ్డి అన్నారు. తమ పాలనలో ఆరోగ్యశ్రీ కింద రూ.2,700 కోట్లు చెల్లించామని చెప్పారు. సీఎంఆర్‌ఎఫ్ కింద రూ.2,526 కోట్లు ఖర్చు పెట్టామన్న ఆయన, పేదల వైద్యం కోసం ఈ స్థాయిలో ఏ ప్రభుత్వం ఖర్చు చేయలేదన్నారు. తాము అధికారంలోకి వచ్చాక వైద్యశాఖపై రూ.21 వేల కోట్లు ఖర్చుపెట్టామన్నారు. ఉస్మానియా ఆస్పత్రి కూలిపోయేలా ఉందని,



2

రేవంత్ ఇల్లు కూడా నిషేధిత

## జాబితాలో ఉంది

బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు

- జాబితా నుంచి సీఎం ఇంటిని తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపణ
- నిషేధిత ఆస్తుల జాబితాపై విచారణ జరిపి శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్
- సామాన్యుల పరిస్థితి ఏమిటన్న హరీశ్ రావు

## తెలంగాణలో సర్ ముసాయిదా విడుదల..



2

విద్యార్థులు,పరిశ్రమలను కలిపే

## జాబ్ పోర్టల్..

దేశంలోనే తొలిసారి: మంత్రి వివేక్

2



ప్రజలను కార్యాలయాల చుట్టూ

## తిప్పొద్దు

- ప్రజలను ఇబ్బంది పెడితే సహించేది లేదని హెచ్చరిక
- 22ఏ భూములపై పొంగులేటి కీలక ఆదేశాలు
- ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పొద్దని సూచన
- 22ఏలో ఉండని దరఖాస్తు తిరస్కరించొద్దని ఆదేశం
- భూమి నిషేధిత జాబితాలోకి ఎలా వచ్చిందో పరిశీలన
- రికార్డులు పూర్తిగా తనిఖీ చేసి నిర్ణయం తీసుకోవాలని ఆదేశం

2



**హైదరాబాద్ పల్స్,హైదరాబాద్**

22ఏ నిషేధిత భూముల జాబితాలో ప్రైవేటు భూములు చేరుతున్న అంశంపై తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. 22ఏను అడ్డుపెట్టుకుని ప్రజలను ఇబ్బంది పెడితే సహించేది లేదని అధికారులను హెచ్చరించారు. భూ సమస్యల పరిష్కారం కోసం ప్రజలను పదేపదే కార్యాలయాల చుట్టూ తిప్పుకోవద్దని స్పష్టం చేశారు. దరఖాస్తులను జాప్యం లేకుండా

వందేమాతరం చరిత్ర

## తెలుసుకోవాలి..

సోనియాపై బండి సంజయ్ ఫైర్

2



కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్‌లను

- రేవంత్ ప్రభుత్వంపై ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ధ్వజం
- కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్‌లను యథాతథంగా కొనసాగించాలన్న ప్రవీణ్ కుమార్
- కోర్టు నుంచి వ్యతిరేక తీర్పు వచ్చేలా రేవంత్ ప్రభుత్వం కుట్ర చేస్తోందని మండిపాటు
- డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపులో అక్రమాలు జరిగాయని ఆరోపణ

## నీరుగార్చే కుట్ర

2



**హైదరాబాద్ పల్స్,హైదరాబాద్**

తెలంగాణలో పేదల సంక్షేమానికి సంబంధించిన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను రద్దు చేయడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఈ పథకాలను యథాతథంగా కొనసాగించాలని, అలాగే డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల

# త్వరగా దర్యాప్తు ముగించాలి

రామ మందిర విరాళాల కేసు



- త్వరగా దర్యాప్తు ముగించాలని సిట్ కు సుప్రీంకోర్టు ఆదేశం
- అయోధ్య రామ మందిర విరాళాల చోరీ కేసు
- స్టేటస్ రిపోర్ట్ దాఖలు చేయాలని ప్రత్యేక దర్యాప్తు బృందానికి సుప్రీంకోర్టు ఆదేశం

**హైదరాబాద్ పల్స్,డెస్క్**

అయోధ్య రామ మందిర విరాళాల చోరీ, దుర్వినియోగం కేసుపై సోమవారం సుప్రీం కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. త్వరగా దర్యాప్తు పూర్తి చేసి, తార్కిక ముగింపునకు రావాలని ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్)ను ఆదేశించింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, న్యాయమూర్తులు జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీ, జస్టిస్ వి.మోహనలతో కూడిన త్రిసభ్య

2



## విజయ్ ప్రభుత్వానికి ఊరట

కర్ణాటకకు సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు..

- తమకు రావలసిన నీటి వాటా అందడం లేదని తమిళనాడు ప్రభుత్వం పిటిషన్
- ప్రస్తుతం 12,000 క్యూసెక్కులకు పైగా నీటిని విడుదల చేస్తున్నామని తెలిపిన కర్ణాటక
- పరిస్థితిని సమీక్షిస్తామని పేర్కొన్న ధర్మాసనం
- కావేరి జలాల విడుదలలో సీడబ్ల్యూఎంఏ ఆదేశాలను పాటించాలన్న సుప్రీంకోర్టు
- తదుపరి విచారణ ఆగస్టు 24వ తేదీకి వాయిదా

2




డీఎస్సీ నియామకాల్లో

## డీవియేషన్ లేదు

దమ్ముంటే అసెంబ్లీకి వచ్చి చర్చించాలి: వైసీపీకి చంద్రబాబు సవాల్

- మెగా డీఎస్సీ నియామకాల్లో అంతా పారదర్శకమేనన్న సీఎం చంద్రబాబు
- అసెంబ్లీలో సుదీర్ఘ ప్రసంగం డీఎస్సీపై వైసీపీది హిట్ అండ్ రన్ తరహా దుష్ప్రచారం అంటూ ఫైర్
- దమ్ముంటే అసెంబ్లీకి వచ్చి చర్చించాలని ప్రతిపక్షానికి సవాల్
- 148 రోజుల్లో 15,941 ఉద్యోగాలను పారదర్శకంగా భర్తీ చేశామని వెల్లడి
- అసెంబ్లీకి రాకుండా బయట పబ్జీలు ఆడుకుంటున్నారని విమర్శ

2



**హైదరాబాద్ పల్స్,డెస్క్**

మెగా డీఎస్సీ నియామకాల్లో ఒక్క డీవియేషన్ కూడా జరగలేదని, ప్రతిభ ఆధారంగానే అత్యంత పారదర్శకంగా ప్రక్రియను పూర్తి చేశామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ అంశంపై వైసీపీ చేస్తున్నది కేవలం హిట్ అండ్ రన్ ఆరోపణలేనని, వారికి దమ్ము, ధైర్యం ఉంటే శాసనసభకు వచ్చి చర్చించాలని

## రేవంత్ ఇల్లు కూడా నిషేధిత జాబితాలో ఉంది

మొదటి పేజీ రువాయి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసం కూడా నిషేధిత ఆస్తుల జాబితాలో ఉందని, దానిని ఆ జాబితా నుంచి తొలగించేందుకు ప్రభుత్వం తెరవెనుక ప్రయత్నాలు చేస్తోందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు సంచలన ఆరోపణలు చేశారు. ఈ అంశంపై సమగ్ర విచారణ జరిపి, తక్షణమే శ్వేతపత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.సోమవారం హరీశ్ రావు మీడియాతో మాట్లాడుతూ, "ముఖ్యమంత్రి నివాసానికే ఈ పరిస్థితి ఎదురైతే, ఇక సామాన్య ప్రజల గతి ఏమిటి?" అని ప్రశ్నించారు. అసలు ఏ ప్రాతిపదికన ఆస్తులను నిషేధిత జాబితాలో చేర్చారో విచారణ జరపాలని, ఆ జాబితాలో ఉన్న ఆస్తులు పూర్తి వివరాలను బహిర్గతం చేయాలని కోరారు. ఈ సమస్య పరిష్కారానికి ప్రభుత్వం స్పష్టమైన కాలపరిమితిని ప్రకటించాలని డిమాండ్ చేశారు. నిషేధిత జాబితాకు సంబంధించి సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేసినప్పటికీ, ప్రభుత్వం నుంచి ఎటువంటి సమాధానం రావడం లేదని ఆయన విమర్శించారు.

## విద్యార్థులు,పరిశ్రమలను కలిపే జాబ్ పోర్టల్..

మొదటి పేజీ రువాయి

మెదక్, ఆగస్టు 17: దేశంలోనే మొదటిసారిగా పరిశ్రమలను విద్యార్థులను జాబ్ పోర్టల్ కనెక్ట్ చేస్తుందని మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. ఈరోజు(సోమవారం) జిల్లాలోని మనోహరాబాద్ మండలం ముప్పిరెడ్డిపల్లిలోని పారిశ్రామిక ప్రాంతంలో జాబ్ పోర్టల్‌ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఈ ప్రాంతంలో వెయ్యి పరిశ్రమలు ఉన్నాయని.. స్కిల్డ్ మ్యాన్ పవర్ అవసరం ఉందని అన్నారు. జిల్లా యంత్రాంగం, పరిశ్రమల యజమానులు కలిసి చేస్తున్న మంచి ప్రయత్నం ఇది అని చెప్పుకొచ్చారు. ఈ ప్రాంతంలో, దేశంలో నిరుద్యోగం పెద్ద సమస్యగా మారిందన్నారు. టామ్ కామ్ సంస్థ ద్వారా విదేశాల్లో ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నామన్నారు.స్థానిక పరిశ్రమలకు కూడా ఉద్యోగులను, స్కిల్డ్ లేబర్‌ను అందించాల్సిన అవసరం ఉందని చెప్పారు. విద్యార్థులు కేవలం సాఫ్ట్‌వేర్ పైనే దృష్టి సారించకుండా... ఇంకా చాలా రంగాల్లో కూడా మంచి అవకాశాలు ఉన్నాయని అన్నారు. సింగరేణి ప్రాంతం మందమర్రిలో జర్మన్ నేర్పిస్తున్నామని.. వారిలో బీ2 లెవల్ వచ్చిందన్నారు. వారి కోసం రూ.25 లక్షల జీతం ఎదురుచూస్తోందని తెలిపారు. వీసా ఖర్చులను కూడా సగం వరకూ ప్రభుత్వమే భరిస్తోందని తెలిపారు. విదేశాలకు వెళ్తే ఎన్నో కుటుంబాలు బాగుపడతాయని మంత్రి వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు.

## తెలంగాణలో సర్ ముసాయిదా విడుదల..

మొదటి పేజీ రువాయి

హైదరాబాద్: తెలంగాణలో రాష్ట్ర ఎన్నికల సంఘం సర్ ముసాయిదా ఓటర్ల జాబితాను విడుదల చేసింది. సర్ ప్రక్రియలో మొదటి భాగం పూర్తయిందని రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా 78.30 శాతం ఎన్యూమరేషన్ పత్రాలు అందినట్లు తెలిపారు. 2.73 శాతం మంది చనిపోయినవారిగా గుర్తించినట్లు సుదర్శన్‌రెడ్డి వెల్లడించారు. మరోవైపు సుమారు 60 లక్షల మంది అనామలీస్ ఓటర్లు ఉన్నట్లు తెలిపారు.అలాగే 32 లక్షల మంది ఓటర్లు మ్యాపింగ్ చేసుకోలేదని గుర్తించారు. ఈ నేపథ్యంలో సుమారు 92 లక్షల మందికి నోటీసులు జారీ చేయనున్నట్లు సుదర్శన్‌రెడ్డి తెలిపారు. నోటీసులు అందుకున్న ఓటర్లు సంబంధిత పత్రాలను సమర్పించి తమ వివరాలను నిర్ధారించుకోవాలని సూచించారు. నోటీసులు అందుకున్న వారు వీలైనంత త్వరగా స్పందించాలని కోరారు. ఏ కారణంతో నోటీసు జారీ చేశామో స్పష్టంగా తెలియజేస్తామని సుదర్శన్‌రెడ్డి తెలిపారు. ఓటు తొలగింపుపై అభ్యంతరాలు ఉన్నవారు తమ అభ్యంతరాలను సమర్పించవచ్చని పేర్కొన్నారు.

**సర్ జాబితా ముసాయిదా కోసం ఇక్కడ క్లిక్ చేయండి..**

ఆగస్టు 17 నుంచి అక్టోబర్ 15 వరకు అభ్యంతరాలు, సంబంధిత దరఖాస్తులను పరిశీలించనున్నట్లు సుదర్శన్‌రెడ్డి వెల్లడించారు. పరిశీలన ప్రక్రియ పూర్తయిన అనంతరం అక్టోబర్ 19న తుది ఓటర్ల జాబితాను విడుదల చేయనున్నట్లు తెలిపారు. సర్ ప్రక్రియను పూర్తి చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా 2 వేల మందికి పైగాఅధికారులు పాల్గొంటారని సుదర్శన్‌రెడ్డి వెల్లడించారు.

## విద్య,వైద్యాన్ని ప్రాధాన్యతగా తీసుకున్నాం

మొదటి పేజీ రువాయి

పదేళ్లు అధికారంలో ఉన్న వారికి ఉస్మానియా ఆస్పత్రి కడదామనే ఆలోచన రాలేదన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం టిమ్స్ ఆస్పత్రులకు టెంకాయ కొట్టిందని, నిర్మాణాన్ని మాత్రం మర్చిపోయిందని రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. టిమ్స్ ఆస్పత్రులు పూర్తయితే పేదల వైద్యానికి 10 వేల పడకలు అందుబాటులోకి వస్తాయన్నారు. 2027 డిసెంబర్? 9లోపు ఉస్మానియా, మిగిలిన టిమ్స్ ఆస్పత్రులు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. కార్పొరేట్ ఆస్పత్రులకు తీసిపోని విధంగా ప్రభుత్వ ఆస్పత్రులను నిర్వహిస్తామన్న రేవంత్ రెడ్డి, టిమ్స్‌కు వచ్చే రోగులకు ఆహారం, ఇతర వసతులు కల్పిస్తున్నామన్నారు. రోగులతో పాటు వచ్చే బంధువులకు ఆహారం, వసతి సౌకర్యం కల్పిస్తామన్నారు.బీఆర్ఎస్ నేతలు పగటి వేషగాళ్లలా తయారయ్యారు

బీఆర్ఎస్ నేతలు పగటి వేషగాళ్ల మాదిరిగా తయారై హడావుడి చేస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తాము టిమ్స్ ఆస్పత్రిని ప్రారంభిస్తామనేలోపే ఇక్కడికి వచ్చి హడావుడి చేస్తున్నారన్నారు. ఇక్కడికి వచ్చి టిమ్స్‌ను పరిశీలించి ఇది వాళ్లే కట్టామంటున్నారన్నారు. ఈ సందర్భంగా సనత్ నగర్ ఎమ్మెల్యే తీరుపై సీఎం ఛలోక్తులు విసిరారు.ప్రభుత్వ ఆస్పత్రుల్లో సర్జరీలు చేసే డాక్టర్లకు ఇన్సెంటివ్స్ ఇస్తామన్నారు. పేదలకు విశ్వాసం కలిగిస్తే మన జన్మసార్థకం అయినట్లేనన్నారు. విద్యార్థులకు ఉచిత విద్య, సాంకేతిక నైపుణ్యం అందిస్తే వాళ్లే బతుకుతారు. ఎవరూ ఇష్టంతో సంక్షేమ పథకాలు తీసుకోరు, కష్టం వస్తేనే తీసుకుంటారన్నారు. ప్రజలు వాళ్ల కాళ్ల మీద వాళ్లు నిలబడేలా విధానాలు అమలు చేస్తే సంక్షేమ పథకాలు కోరుకోరన్నారు.

## నీరుగార్చే కుట్ర

మొదటి పేజీ రువాయి

కేటాయింపులో జరిగిన అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి అర్హులైన పేదలకు ఇళ్లను కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు.మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్ రెడ్డి, నోముల భరత్ కుమార్ ఆధ్వర్యంలో నల్లగొండ కలెక్టరేట్ ఎదుట బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన భారీ ధర్నాలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పాల్గొని మాట్లాడారు. ఈ పథకాలపై కోర్టులో విచారణ జరుగుతున్న విషయం తెలిసి కూడా, కావాలనే ప్రభుత్వం తరఫున సరైన వాదనలు వినిపించకుండా కోర్టు నుంచి వ్యతిరేక తీర్పు వచ్చేలా రేవంత్ రెడ్డి ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఆరోపించారు. బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా పొన్నం ప్రభాకర్ ఉన్నప్పటికీ, ఈ సంక్షేమ పథకాలను నీరుగార్చే ప్రయత్నాలు జరుగుతుండటం విచారకరమన్నారు.అలాగే నల్గొండ పట్టణంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపులో పెద్ద ఎత్తున డబ్బులు తీసుకుని అనర్హులకు ఇచ్చారని, దీనిపై పూర్తిస్థాయి విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చేందుకు వెళుతున్న బీఆర్ఎస్ నేతలను పోలీసులు అడ్డుకోవడంతో అక్కడ కొంత ఉద్రిక్తత నెలకొంది. జాయింట్ కలెక్టర్ మెమోరాండం స్వీకరించేందుకు రాగా బీఆర్ఎస్ నాయకులు ఇచ్చేందుకు నిరాకరించారు. చివరకు గ్రీవెన్స్ సెల్‌లో కలెక్టర్‌ను కలవడానికి పోలీసులు అనుమతించడంతో, నాయకులు కలెక్టర్‌ను నేరుగా కలిసి తమ వినతిపత్రాన్ని అందజేశారు.

## ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పొద్దు

మొదటి పేజీ రువాయి

పరిష్కరించాలని ఆదేశించారు.22ఏ జాబితాలో భూమి ఉందనే కారణంతోనే దరఖాస్తును తిరస్కరించవద్దని మంత్రి సూచించారు. అసలు ఆ భూమి నిషేధిత జాబితాలోకి ఎలా వచ్చిందో పరిశీలించాలని చెప్పారు. సంబంధిత రెవెన్యూ రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే నిర్ణయం తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నిజమైన భూ హక్కుదారులకు న్యాయం చేస్తూనే ప్రభుత్వ భూములను కాపాడాలని సూచించారు.నిషేధిత భూముల అంశంపై రాష్ట్ర సచివాలయంలో మంత్రి పొంగులేటి సమీక్ష నిర్వహించారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలు, సబ్ రిజిస్ట్రార్లు ఈ సమావేశానికి హాజరయ్యారు. ప్రజల నుంచి వస్తున్న దరఖాస్తులు, ఫిర్యాదులపై అధికారులను మంత్రి వివరాలు అడిగి తెలుసుకున్నారు.భూ సమస్యలపై ప్రజలు నేరుగా ఫిర్యాదు చేసేందుకు త్వరలో టోల్‌ఫ్రీ నంబర్ ఏర్పాటు చేస్తామని మంత్రి తెలిపారు. 22ఏ భూముల విషయంలో నిబంధనల పేరుతో ప్రజలకు అనవసర ఇబ్బందులు కలిగించకుండా సమస్యలను పరిష్కరించాలని అధికారులకు స్పష్టం చేశారు.

## డీఎస్సీ నియామకాల్లో డీవియేషన్ లేదు..

మొదటి పేజీ రువాయి

ఆయన సవాల్ విసిరారు. ఒడిశా కూలీలతో, 90 ఏళ్ల జగన్ జెన్ జీ వృద్ధులతో ఫేక్ ప్రదర్శనలు చేయిస్తూ డీఎస్సీపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఇవాళ శాసనసభలో మెగా డీఎస్సీ నియామకాలపై జరిగిన చర్చలో సీఎం సుదీర్ఘంగా మాట్లాడారు.

**విద్యాభివృద్ధికి టీడీపీ కట్టుబడి ఉంది**

విద్యార్థులకు మంచి విద్య, నైపుణ్యాలు అందిస్తే వారే అత్యుత్తమ మానవ వనరులుగా తయారవుతారని తమ ప్రభుత్వం విశ్వసిస్తుందని చంద్రబాబు అన్నారు. ఎన్టీఆర్ హయాంలో రెసిడెన్షియల్ పాఠశాలలు, మహిళా యూనివర్సిటీ ఏర్పాటుతో విద్యా సంస్కరణలకు శ్రీకారం చుట్టామని గుర్తుచేశారు. తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రతి కిలోమీటరుకు ఓ ప్రాథమిక పాఠశాల, మండలానికి ఓ జూనియర్ కాలేజీ, జిల్లాకు ఓ మెడికల్ కాలేజీ ఏర్పాటు చేశామని తెలిపారు. 2019-24 మధ్య ఐదేళ్లలో ఒక్క ఉపాధ్యాయ పోస్టును కూడా భర్తీ చేయని పాలకులు, విద్యారంగంపై డబ్బాలు కొట్టుకున్నారని ఎద్దేవా చేశారు. ఇప్పటివరకు 14 డీఎస్సీలు జరిగితే, వాటిలో 11 డీఎస్సీలను టీడీపీ, ఎన్డీయే ప్రభుత్వాల హయాంలోనే నిర్వహించి, అవినీతికి ఆస్కారం లేకుండా నియామకాలు చేపట్టామని వివరించారు.

**148 రోజుల్లోనే పారదర్శకంగా నియామకాలు**

గత పాలకులు ఐదేళ్లలో చేయలేని పనిని, తాము అధికారంలోకి వచ్చిన వెంటనే తొలి సంతకంతో చేసి చూపించామని చంద్రబాబు అన్నారు. మెగా డీఎస్సీ ద్వారా 15,941 ఉద్యోగాలను కేవలం 148 రోజుల్లోనే పారదర్శకంగా భర్తీ చేశామని వివరించారు. టెట్, డీఎస్సీ నోటిఫికేషన్ల నుంచి హారిజాంటల్, వర్టికల్ రిజర్వేషన్ల ప్రక్రియ వరకు అన్నీ కట్టుదిట్టంగా చేపట్టామన్నారు.13 సబ్జెక్టులకు 42 వేల ప్రశ్నలను ఎంపిక చేసి, 154 కేంద్రాల్లో కంప్యూటర్ ఆధారిత (సీబీటీ) విధానంలో పరీక్షలు నిర్వహించి, ఫలితాలను కూడా పారదర్శకంగా విడుదల చేశామని తెలిపారు. మెరిట్ కమ్ రోస్టర్ విధానంలోనే పూర్తి ప్రతిభ ప్రకారం 15,941 మందిని ఎంపిక చేశామని, నియామక ప్రక్రియ వివరాలన్నీ ఆన్‌లైన్‌లో ఉన్నాయని, ఇంతకంటే పారదర్శకత ఎక్కడ ఉంటుందని ప్రశ్నించారు. ఫిర్యాదుల పరిష్కారానికి జోనల్, రాష్ట్రస్థాయి కమిటీలతో పాటు అప్పీలేట్ అథారిటీని కూడా ఏర్పాటు చేశామన్నారు.

**వైసీపీవి ఫేక్ ఆందోళనలు, కుట్రలు**

డీఎస్సీపై వైసీపీ నిరాధార ఆరోపణలు చేస్తోందని సీఎం ధ్వజమెత్తారు. "గొడ్డలి పార్టీ నేతలు ఒడిశా కూలీలతో, 90 ఏళ్ల జగన్ జెన్‌జీ వ్యక్తులతో ఫేక్ ధర్నాలు చేయిస్తున్నారు. ప్రభుత్వంలో పనిచేసి రిటైరైన ఓ ఐఏఎస్ అధికారి, ఓ మాజీ మంత్రి ఇష్టానుసారం మాట్లాడుతున్నారు" అని విమర్శించారు. వైసీపీ ఆరోపణలను సహించలేకే డీఎస్సీలో ఉద్యోగాలు సాధించిన టీచర్లే స్వయంగా రోడ్లపైకి వస్తున్నారని, మొన్న కర్నూలులో, నిన్న విజయవాడలో భారీగా ఆందోళనలు చేశారని గుర్తుచేశారు. "పిల్లలకు పాఠాలు చెబుతాం.. మా ప్రతిభను కించపరిస్తే గుణపాఠం కూడా చెబుతాం" అని వారు నినదించిన విషయాన్ని చంద్రబాబు సభ దృష్టికి తెచ్చారు.

తమ ప్రభుత్వం ప్రజలకు జవాబుదారీ అని, కుట్రలు చేసే పార్టీలకు కాదని చంద్రబాబు తేల్చిచెప్పారు. "ధైర్యం ఉంటే అసెంబ్లీకి వచ్చి చర్చించాలి. అడ్డంగా దొరికిపోతామనే భయంతో వారు సభకు రావడం లేదు. సిగ్గులేని ఆ పార్టీ సభ్యులు అసెంబ్లీకి రాకుండా బయట పబ్జీలు ఆడుకుంటున్నారు. రెండున్నరేళ్లుగా సభకు రాకుండానే జీతాలు, ప్రివిలేజెస్ తీసుకుంటున్నారు. నా జీవితంలో ఇలాంటి పార్టీని చూడలేదు" అని తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తనకు ప్రజల పట్ల పూర్తి బాధ్యత ఉందని, రాష్ట్రంలో ఎలాంటి కుట్రలు పనిచేయవని, ఉపాధ్యాయ నియామకాలు అత్యంత జవాబుదారీతనంతో జరిగాయని సీఎం పునరుద్ఘాటించారు.

## భారీ కుట్ర భగ్నం

మొదటి పేజీ రువాయి

పాకిస్థాన్ ఐఎస్ఐ మద్దతుతో కార్యకలాపాలు సాగిస్తున్న 'షాజాద్ భట్టి నెట్‌వర్క్' అనే ఉగ్రవాద ముఠాను పూర్తిగా నిర్మూలించినట్లు కేంద్ర హోంమంత్రి అమిత్ షా సోమవారం ప్రకటించారు. స్వాతంత్ర్య దినోత్సవానికి ముందే దేశంలో విధ్వంసక దాడులు చేసేందుకు పన్నిన భారీ కుట్రను భద్రతా బలగాలు భగ్నం చేశాయని, ఈ క్రమంలో 14 రాష్ట్రాల్లో 200 మందికి పైగా నిందితులను అరెస్ట్ చేసినట్లు ఆయన వెల్లడించారు.ఈ మేరకు అమిత్ షా సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా వివరాలను వెల్లడించారు. భద్రతా బలగాలు సమన్వయంతో చేపట్టిన ఆపరేషన్ల ద్వారా ఈ నెట్‌వర్క్‌ను ఛిన్నాభిన్నం చేసినట్లు పేర్కొన్నారు. ఉగ్రవాదంపై నరేంద్ర మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న జీరో టాలరెన్స్ విధానానికి ఈ విజయమే నిదర్శనమని ఆయన స్పష్టం చేశారు.కేంద్ర హోం మంత్రిత్వ శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం, ఆగస్టు 12వ తేదీన దేశవ్యాప్తంగా 14 రాష్ట్రాల్లో ఏకకాలంలో దాడులు నిర్వహించారు. ఈ ఆపరేషన్?లలో మొత్తం 253 మందిని అదుపులోకి తీసుకోగా, 200 మందికి పైగా నిందితులను అధికారికంగా అరెస్ట్ చేశారు. ఈ వ్యవహారంలో ఇప్పటివరకు 80కి పైగా ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. అత్యధికంగా ఉత్తరప్రదేశ్‌లో 62 మంది, హర్యానాలో 52, ఢిల్లీలో 51, పంజాబ్‌లో 44 మందిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుల నుంచి ఐఈడీలు, పాకిస్థాన్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ ముద్రలు కలిగిన గ్రెనేడ్లు, పిస్టళ్లు, మందుగుండు సామాగ్రితో పాటు గూఢచర్యం కోసం వినియోగించే రహస్య కెమెరాలను స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు.షాజాద్ భట్టి నెట్‌వర్క్, ప్రధానంగా గ్రెనేడ్, ఐఈడీలు, పెట్రోల్ బాంబు దాడులతో పాటు లక్షిత హత్యలకు కుట్ర పన్నుతున్నట్లు అధికారులు వివరించారు. పోలీసు స్టేషన్లు, రక్షణ సంస్థలు, మతపరమైన ప్రదేశాలపై నిఘా ఉంచేందుకు ఈ ముఠా స్థానికులకు భారీగా నగదు చెల్లించిందని ప్రాథమిక విచారణలో వెల్లడైంది.

## త్వరగా దర్యాప్తు ముగించాలి

మొదటి పేజీ రువాయి

ధర్మాసనం సోమవారం ఈ కేసు విచారణ చేసింది. ఈ కేసు దర్యాప్తులో సాధించిన పురోగతిపై స్టేటస్ రిపోర్టును రెండు వారాల్లోగా సీల్డ్ కవర్‌లో పెట్టి దాఖలు చేయాలని స్పష్టం చేసింది. దర్యాప్తులో పారదర్శకత కోసం వివిధ పక్షాలు (లిటిగెంట్స్) ఇచ్చే సహేతుకమైన సూచనలను కూడా పరిశీలించాలని ఆదేశించింది. సిట్ నివేదికను పరిశీలించిన తర్వాత భక్తులు ఇచ్చే విరాళాల నిర్వహణలో సంస్కరణలు తీసుకురావడానికి అవసరమైన మార్గదర్శకాలు జారీ చేస్తామని సుప్రీంకోర్టు పేర్కొంది.

## విజయ్ ప్రభుత్వానికి ఊరట

మొదటి పేజీ రువాయి

కావేరి నదీ జలాలను తమిళనాడుకు విడుదల చేసే అంశంలో కావేరి నీటి నిర్వహణ ప్రాధికార సంస్థ (సీడబ్ల్యూఎంఏ) జారీ చేసిన ఆదేశాలను కచ్చితంగా పాటించాలని కర్ణాటక ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు సోమవారం ఆదేశించింది. ఈ వివాదంపై తదుపరి విచారణను ఆగస్టు 24వ తేదీకి వాయిదా వేసింది.తమకు కేటాయించిన నీటి వాటాను కర్ణాటక సక్రమంగా విడుదల చేయడం లేదని ఆరోపిస్తూ తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. కర్ణాటక రిజర్వాయర్లలో తగినంత నీరు ఉన్నప్పటికీ, సీడబ్ల్యూఎంఏ ఆదేశాలను ఆ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం లేదని తమిళనాడు తరఫు న్యాయవాదులు ధర్మాసనం ముందు వాదనలు వినిపించారు.ఈ పిటిషన్‌పై జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. తాము ఇప్పటికే నీటి విడుదలను పెంచామని, సోమవారం ఉదయం నాటికి 12,000 క్యూసెక్కులకు పైగా నీటిని విడుదల చేస్తున్నామని కర్ణాటక ప్రభుత్వం కోర్టుకు వెల్లడించింది. రాష్ట్రంలో కరవు పరిస్థితులు నెలకొన్నప్పటికీ, గణనీయమైన స్థాయిలో నీటిని వదులుతున్నట్లు వివరించింది.ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం, కర్ణాటక ప్రభుత్వం నీటి సరఫరాను పూర్తిగా నిలిపివేయలేదని అభిప్రాయపడింది. ఈ పరిస్థితులను తాము నిశితంగా పర్యవేక్షిస్తామని పేర్కొంటూ, నీటి విడుదలకు సంబంధించిన తాజా నివేదికను సమర్పించాలని ఆదేశించింది. ఈలోగా సీడబ్ల్యూఎంఏ ఆదేశాలను కచ్చితంగా అనుసరించాలని కర్ణాటకకు స్పష్టం చేస్తూ విచారణను వాయిదా వేసింది. కావేరి ట్రైబ్యునల్ అవార్డు, సుప్రీంకోర్టు తీర్పుల ప్రకారం ఇరు రాష్ట్రాల మధ్య జలాల పంపిణీని సీడబ్ల్యూఎంఏ పర్యవేక్షిస్తోంది.

## వందేమాతరం చరిత్ర తెలుసుకోవాలి..

మొదటి పేజీ రువాయి

హైదరాబాద్, ఆగస్టు 17: వందేమాతరం గీతాన్ని అవమానించారంటూ కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, మల్లికార్జున ఖర్గేపై కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. సోనియా గాంధీ, మల్లికార్జున ఖర్గే వందేమాతరం చరిత్రను తెలుసుకోవాలని సూచించారు. స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రజల్లో స్ఫూర్తిని నింపిన గీతం వందేమాతరమని, ఈ గీతాన్ని విని అప్పట్లో బ్రిటీష్ వారు భయపడ్డారని పేర్కొన్నారు. ఇప్పుడు వందేమాతరం పూర్తి గీతాన్ని చూసి కాంగ్రెస్ వణుకుతోందని విమర్శించారు. దేశం మారితే సరిపోదని.. దేశ విలువలు, సంస్కృతి, వేల ఏళ్ల చరిత్ర గురించి కూడా తెలుసుకోవాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీపై తీవ్ర వ్యాఖ్యలు చేస్తూ.. అది ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ కాదని, ఇటలీ నేషనల్ కాంగ్రెస్ అంటూ విమర్శించారు. వందేమాతరాన్ని కాంగ్రెస్ అవమానించడంపై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలను దేశం నుంచి తరిమికొట్టాలని పిలుపునిచ్చారు.నీట్ వ్యవహారంలో దోషులను అరెస్ట్ చేసి విచారణ జరిపారని, మళ్లీ పరీక్ష నిర్వహించి ఫలితాలను కూడా వెల్లడించారని బండి సంజయ్ తెలిపారు. విద్యార్థుల్లో విపక్షాలు విషబీజాలు నాటుతున్నాయని ఆరోపించారు. విపక్షాల మాటల్లోని అంతరార్థాన్ని యువత అర్థం చేసుకోవాలని, వాస్తవాలను గ్రహించకపోతే మోసపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. బీజేపీ, బీఆర్ఎస్ ఎప్పటికీ ఒక్కటి కావని స్పష్టం చేసిన ఆయన.. కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటేనని ఆరోపించారు. గతంలో రెండు పార్టీలు కలిసి పోటీ చేసి అధికారం పంచుకున్నాయని, ఇప్పుడు కూడా లోపాయికారీ ఒప్పందం కొనసాగుతోందని విమర్శించారు. అందుకే బీఆర్ఎస్ అవినీతి కేసులు ముందుకు సాగడం లేదని ఆరోపించారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు అడ్రస్ లేకుండా పోయాయని, తెలంగాణలో బీజేపీ సింగిల్‌గా పోటీ చేసి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అప్పులు తీరాలన్నా, రాష్ట్రంలో అభివృద్ధి జరగాలన్నా బీజేపీ అధికారంలోకి రావాల్సిందేనని ఆయన పేర్కొన్నారు.

# సర్వాయి పాపన్న కాంస్య విగ్రహాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరణ

**జయంతి వేడుకలను విజయవంతం చేయాలి.**

**జక్కే వీరాస్వామి గౌడ్**

**హైదరాబాద్, ఆగస్టు 17 (హైదరాబాద్ పల్స్ ప్రతినిధి):** సర్దార్ సర్వాయి పాపన్న 376వ జయంతి సందర్భంగా మంగళవారం సాయంత్రం 4 గంటలకు హైదరాబాద్ సచివాలయం ఎదురుగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా సర్వాయి పాపన్న కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించనున్నట్లు సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు జక్కే వీరాస్వామి గౌడ్ తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లోని సంఘం రాష్ట్ర కార్యాలయంలో విగ్రహావిష్కరణ పోస్టర్‌ను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. గత 25 ఏళ్లుగా సర్వాయి పాపన్న విగ్రహాన్ని నగర నడిబొడ్డున, హుస్సేన్‌సాగర్ తీరంలో ఏర్పాటు చేయాలని వివిధ రూపాల్లో పోరాటాలు నిర్వహించామని, ప్రభుత్వం స్పందించి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం హర్షణీయమని అన్నారు. ఈ సందర్భంగా గీత వృత్తిదారుల సమస్యలపై ముఖ్యమంత్రి స్పందిస్తారనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. గత మూడు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న గీత వృత్తిదారుల ఎక్స్‌గ్రేషియాను విడుదల చేయాలని, జనగామ జిల్లాకు సర్వాయి పాపన్న పేరు పెట్టాలని, 50 ఏళ్లు నిండిన గీత వృత్తిదారులకు పెన్షన్ మంజూరు చేయాలని కోరారు. చెట్టు ఎక్కి ప్రమాదానికి గురైన గీత వృత్తిదారులకు సదరం సర్టిఫికెట్ ప్రక్రియను సులభతరం చేయడంతో పాటు ఎక్స్‌గ్రేషియాను పెంచాలని, ప్రమాదాల్లో మరణించిన గీత వృత్తిదారుల కుటుంబాలకు అందించే ఆర్థిక సహాయాన్ని పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు. గతంలో కార్పొరేషన్ ద్వారా అందించిన తక్షణ సహాయ పథకాలను పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌తో పాటు మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు హాజరుకానున్నారని వీరాస్వామి గౌడ్ తెలిపారు.



కార్యక్రమానికి గౌడ సంఘాల ప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు రవికుమార్ గౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పల్సం సోమన్న గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పొన్నం బిక్షపతి గౌడ్, రాష్ట్ర కోశాధికారి రెగటి నాగరాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గౌలిదొడ్డిలో నిర్మాణ వ్యర్థాల బదిలీ కేంద్రం ప్రారంభం

**శేరిలింగంపల్లి ప్రాంతంలో ఘన వ్యర్థాల నిర్వహణకు మరింత పటిష్ఠ చర్యలు**

**శేరిలింగంపల్లి, ఆగస్టు 17 (హైదరాబాద్ పల్స్ ప్రతినిధి):** శేరిలింగంపల్లి ప్రాంతంలో నిర్మాణ, కూల్చివేతల వ్యర్థాల నిర్వహణను మరింత సమర్థంగా చేపట్టేందుకు గౌలిదొడ్డిలో నూతనంగా ఏర్పాటు చేసిన నిర్మాణ, కూల్చివేతల వ్యర్థాల బదిలీ కేంద్రాన్ని రాష్ట్ర మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ ప్రారంభించారు. ఈ కేంద్రాన్ని పునర్వినియోగం, వ్యర్థాల నిర్వహణ రంగంలో పనిచేస్తున్న సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ప్రారంభ కార్యక్రమంలో నగర మున్సిపల్ సంస్థ కమిషనర్ జి. సృజన, అదనపు కమిషనర్ వేణుగోపాల్, శేరిలింగంపల్లి ప్రాంతీయ కమిషనర్ నారాయణ అమిత్, శేరిలింగంపల్లి వలయం ఉప కమిషనర్‌తో పాటు వివిధ ప్రభుత్వ విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ నగరంలో రోజురోజుకూ పెరుగుతున్న నిర్మాణ, కూల్చివేతల వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో సేకరించి, తరలించి, సమర్థంగా నిర్వహించేందుకు ఈ



కేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో నిర్మాణ వ్యర్థాలను పడవేయకుండా నియంత్రించడంతో పాటు వాటిని క్రమబద్ధంగా సేకరించి తగిన విధంగా నిర్వహించేందుకు ఈ కేంద్రం దోహదపడుతుందని పేర్కొన్నారు.




శేరిలింగంపల్లి ప్రాంతాన్ని పరిశుభ్రంగా, పచ్చదనంతో కూడిన సుస్థిర పట్టణ ప్రాంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని అధికారులు తెలిపారు. పరిశుభ్రమైన, పచ్చదనంతో కూడిన సుస్థిర శేరిలింగంపల్లి నిర్మాణంలో ఈ బదిలీ కేంద్రం కీలక ముందడుగుగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు.

# ఓల్డ్ బోయిన్పల్లిలో ఘనంగా నాగుల పంచమి పూజలు

**పుట్టలకు పాలు, పూలతో ప్రత్యేక పూజలు నిర్వహించిన మహిళలు**

**ఆగష్టు 17, ఓల్డ్ బోయినపల్లి, హైదరాబాద్ పల్స్ ప్రతినిధి :** సికింద్రాబాద్ సర్కిల్ 3 లోగల ఓల్డ్ బోయిన్పల్లి డివిజన్లో నాగుల పంచమి పూజలు భక్తి శ్రద్ధలతో మహిళలు నిర్వహించారు. శ్రావణ మాసం శుక్ల పక్షం పంచమి తిథి పవిత్ర దినం రోజున సర్ప దేవతలను మరియు సుబ్రహ్మణ్య స్వామిని భక్తి శ్రద్ధలతో పూజిస్తారు. ఓల్డ్ బోయినపల్లి ప్రాంతంలో ఉన్న శ్రీ నల్ల పోచమ్మ దేవాలయం, శ్రీ దేవి పోచమ్మ దేవాలయం, ఎల్లమ్మ గుడిలో, రాజ రాజేశ్వరి నగర్లోని శ్రీ వీరభద్ర సహిత శివాలయంలో మహిళలు ఉదయాన్నే తలస్నానం చేసి శుభ్రమైన వస్త్రాలు ధరించి ఆలయంలో పుట్ట దగ్గరకు వెళ్లి నాగేంద్రుడు, నాగ దేవతకి ప్రత్యేకంగా పాలు పోసి పూలతో పూజిస్తారు. పసుపు, కుంకుమ, అక్షింతలు మరియు నైవేద్యం సమర్పిస్తారు. పుట్ట అందుబాటులో లేనివారు శివాలయాల్లో లేదా రావి చెట్టు కింద ఉన్న నాగ ప్రతిమలకు పూజలు చేస్తారు. హోమ అభిషేకాల ద్వారా సర్ప దోషాలు, రాహు-కేతు దోషాలు తొలగిపోతాయని నమ్ముతారు. కుటుంబంలో సుఖశాంతులు, సంతోషం వెల్లివిరుస్తాయని భక్తుల విశ్వాసం. సంతాన సౌభాగ్యం కలుగుతుందని పురాణాల ద్వారా తెలుస్తోంది. సనాతన ధర్మంలో పవిత్రమైన శ్రావణ మాసంలో శుక్ల పక్ష పంచమి తిథిన జరుపుకునే 'నాగపంచమి' పర్వదినానికి అపారమైన ఆధ్యాత్మిక ప్రాధాన్యత ఉంది. జాతకంలో అత్యంత ఘోరమైన కాలసర్ప దోషం, రాహు-కేతు దోషాలు లేదా నాగ దోషాలతో బాధపడేవారికి నాగుల పంచమి రోజు ఒక దివ్యమైన అవకాశంగా నిలుస్తుంది. పవిత్రమైన ఈ రోజున ఆచరించే చిన్న చిన్న పూజా విధివిధానాలు, పరిహారాలు సమస్త దోషాలను పరిహరించి, జీవితంలో ఐశ్వర్యం, శాంతిని ప్రసాదిస్తాయి. పుట్టలో పాలు పోయడమనే ఆచారం వెనుక దైవిక సత్యం ఉంది. నాగపంచమి నాడు పుట్టలో పాలు పోయడం తరతరాలుగా వస్తున్న సాంప్రదాయం. శతాబ్దాల క్రితం జరిగిన క్షీరసాగర మథనంలో 'వాసుకి' అనే నాగరాజు తాడుగా మారి సముద్ర మథనంలో కీలక పాత్ర పోషించాడు. వ్యవసాయ భూములలో పంటలకు హాని కలిగించే క్రిమి కీటకాలను, ఎలుకలను అదుపు చేస్తూ పర్యావరణ సమతుల్యతను కాపాడే నాగజాతికి పాలు సమర్పించి కృతజ్ఞతలు తెలపడం మన సంస్కృతిలో భాగం.




అంతేకాదు, పాలు స్వచ్ఛతకు ప్రతీక. పరమశివుడి ఆభరణమైన నాగదేవతలకు పాలు సమర్పించడం వల్ల ఆ నీలకంఠుడి కృపాకటాక్షాలు లభిస్తాయని భక్తుల నమ్మకం. ఈ పూజలలో ఆలయ పూజారులు మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


# సర్వే నంబర్ 23లో డీసీపీ కార్యాలయ స్థలాన్ని రక్షించాలి

**వారంలోపు కంచె ఏర్పాటు చేసి ప్రభుత్వ స్థలాన్ని పరిరక్షించాలి**

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 17 (హైదరాబాద్ పల్స్ ప్రతినిధి):** కుత్బుల్లాపూర్ శాసనసభ నియోజకవర్గం పరిధిలోని పేట్‌బషీరాబాద్ సర్వే నంబర్ 23లో డీసీపీ కార్యాలయం కోసం గతంలో కేటాయించిన రెండు ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని తక్షణమే రక్షించాలని ఆకుల సతీష్ బృందం డిమాండ్ చేసింది. ఈ మేరకు ప్రజావాణిలో అధికారులకు ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు. డీసీపీ కార్యాలయం కోసం కేటాయించిన విలువైన ప్రభుత్వ స్థలానికి తక్షణమే ప్రభుత్వ ఆధీన స్వాధీనం కల్పించి, కంచె ఏర్పాటు చేయాలని కోరారు. ప్రభుత్వ స్థలాన్ని ఇతర నిర్మాణాలకు, ముఖ్యంగా బీఆర్ఎస్ నాయకులకు సంబంధించిన నిర్మాణాలకు దారి మార్గంగా ఉపయోగించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రభుత్వ అవసరాల కోసం కేటాయించిన రెండు ఎకరాల స్థలాన్ని ఇతరుల నిర్మాణాలకు వినియోగించకుండా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజా భద్రతకు సంబంధించిన కీలక ప్రభుత్వ కార్యాలయం కోసం




కేటాయించిన స్థలాన్ని పరిరక్షించడం అధికారుల బాధ్యత అని ఆకుల సతీష్ బృందం పేర్కొంది. రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా నిబంధనల ప్రకారం వ్యవహరించి సర్వే నంబర్ 23లోని రెండు ఎకరాల స్థలాన్ని డీసీపీ కార్యాలయం కోసం కాపాడాలని కోరింది. వారంలోపు స్థలానికి కంచె



ఏర్పాటు చేసి ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోకపోతే శనివారం కుత్బుల్లాపూర్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట శాంతియుత నిరసన కార్యక్రమం చేపడతామని ఆకుల సతీష్ బృందం హెచ్చరించింది.

# నూతన కాలనీల సమగ్ర అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా నిధులు

**అంజనాద్రి నగర్‌లో రూ.20 లక్షలతో భూగర్భ మురుగునీటి కాలువ పనులకు శంకుస్థాపన**

**ఎమ్మెల్యే జి.ఎం.ఆర్**



**అమీన్‌పూర్, ఆగస్టు 17 (హైదరాబాద్ పల్స్ ప్రతినిధి):** నూతనంగా ఏర్పడుతున్న కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని పటాన్‌చెరు శాసనసభ్యుడు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. బీరంగూడ విభాగం పరిధిలోని నర్రేగూడెం అంజనాద్రి నగర్‌లో రూ. 20 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న భూగర్భ మురుగునీటి కాలువ పనులకు సోమవారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన రహదారులు, మురుగునీటి కాలువలు, తాగునీరు తదితర మౌలిక సదుపాయాలను దశలవారీగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. నూతన కాలనీల సమగ్ర అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా నిధులు కేటాయిస్తూ అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నామని పేర్కొన్నారు. భూగర్భ మురుగునీటి కాలువ పనులు పూర్తయితే కాలనీ ప్రజలకు మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని, పరిసరాల్లో పరిశుభ్రమైన వాతావరణం ఏర్పడుతుందని ఎమ్మెల్యే అన్నారు. పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు బాలరాజు, ఇంజినీరింగ్ విభాగం ఉప ఇంజినీర్ వెంకటరమణ, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఇస్నాపూర్‌లో ఘనంగా బోనాల ఉత్సవం

**అమ్మవారి తొట్టెలను ఆవిష్కరించిన కుమ్మరి రమేష్**



**పటాన్‌చెరు, ఆగస్టు 17 (హైదరాబాద్ పల్స్ ప్రతినిధి):** ఇస్నాపూర్‌లో బోనాల పండుగ సందర్భంగా అమ్మవారి తొట్టెల కార్యక్రమాన్ని యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కుమ్మరి రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సంప్రదాయ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యువకులు, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఇస్నాపూర్ పురపాలక సంఘం కౌన్సిలర్ నారాయణదాస్, కాంగ్రెస్ నాయకుడు గడ్డం అరవింద్, మాజీ వార్డు సభ్యుడు బండ రాజు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. గ్రామ ప్రజలు సంప్రదాయ పాటలు, నృత్యాలు, పూజా కార్యక్రమాల్లో పాల్గొని ఉత్సవానికి మరింత శోభ తీసుకొచ్చారు. ఈ సందర్భంగా కుమ్మరి రమేష్ మాట్లాడుతూ గ్రామ వారసత్వం, సంప్రదాయాలను కాపాడటంతో పాటు యువతలో స్థానిక సంస్కృతిపై అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజల భాగస్వామ్యం, నాయకుల సహకారంతో ఉత్సవం విజయవంతమైందని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి, యువతకు అవకాశాలు కల్పించడం వంటి సామాజిక అంశాలపై కూడా చర్చించారు. భవిష్యత్తులో ఇలాంటి సంప్రదాయ, సాంస్కృతిక కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని పాల్గొన్న వారు ఆకాంక్షించారు.

# కంటోన్మెంట్ 7వ వార్డ్ లో సమస్యలపై వివిధ శాఖలతో సమన్వయం

**భేటీలో పాల్గొన్న ఎంపీ ఈటల, నామినేటెడ్ సభ్యురాలు భానుక నార్మద మల్లికార్జున్**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగష్టు 17, సికింద్రాబాద్ :** సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డ్ పరిధిలోని 7వ వార్డులోని పలు సమస్యలపై కాలనీ ప్రెసిడెంట్ల విజ్ఞప్తి మేరకు బంజారా నగర్ కమ్యూనిటీ హాల్‌లో స్థానిక పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ మరియు కంటోన్మెంట్ బోర్డ్ నామినేటెడ్ సభ్యురాలు బానుక నర్మద మల్లికార్జున్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై కాలనీ సభ్యులందరితో మాట్లాడి వారి సమస్యలు పరిష్కరించడానికి కంటోన్మెంట్ బోర్డ్



ఉన్నత అధికారులతో మరియు విద్యుత్ శాఖ అధికారులతో మరియు కాలనీ వాసుల కోరిక మేరకు కాలనీలో గస్తీ కోసం సీఐ మరియు పోలీస్ ఉన్నత అధికారులతో ఎంపీ వెంటనే ఫోన్‌లో మాట్లాడి సమన్వయ పరిచారు. ఈ భేటీలో సమస్యలపై అధికారులు కూడా సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో 7 వ వార్డ్ పరిధిలోని రవి కాలనీ ఫేస్ 1,2,3, బంజారా కాలనీ, ఓబీసీ కాలనీ, అలంకృత కాలనీ ప్రెసిడెంట్లు బిజెపి వార్డు అధ్యక్షులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు మరియు కాలనీ వాసులు, కంటోన్మెంట్ బోర్డ్ ఇంజనీర్లు, హెల్త్ డిపార్ట్మెంట్ అధికార్లు పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీలా వాగ్దానం, ప్రజా పాలనలో శూన్యం

## కాంగ్రెస్ ప్రభుత్వం కళ్లు తెరిచే వరకు పోరాటం ఆగదు ముద్దం

**ఆగష్టు 17, ఓల్డ్ బోయినపల్లి, హైదరాబాద్ పల్స్ ప్రతినిధి :**
కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విస్మరించి, పేదలకు మోసపూరిత హామీలతో, రైతులకు, వితంతువులకు, మహిళలకు, ఆడబిడ్డలకు అందాల్సిన సంక్షేమ పథకాలను నిలిపివేయడంపై ఓల్డ్ బోయిన్‌పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తూ ముద్దం నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో సుమారు మూడు వందల మందితో బోయిన్‌పల్లి బి.ఆర్.ఎస్. పార్టీ కార్యాలయం నుంచి హస్మత్ పేట్ చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి, అనంతరం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు ఇవ్వాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని ఎండగట్టారు. ఆడబిడ్డల ఆశలను నెరవేర్చాల్సిన ప్రభుత్వం వారి జీవితాల్లో నిరాశ నింపుతోందని, పెండింగ్‌లో ఉన్న కళ్యాణ లక్ష్మి చెక్కులను వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. తొలగించిన నిరుపేదల ఆసరా పెన్షన్లను పేదల పక్షాన ఇవ్వాలని గళమెత్తారు. పేదల పొట్ట కొట్టొద్దని, వారికి అందాల్సిన భరోసాను దూరం చేయొద్దని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో కెసిఆర్ కిట్ కన్నతల్లుల బతుకుల్లో వెలుగు నింపాయి అంటూ గర్భిణీలు, బాలింతల సంక్షేమాన్ని విస్మరించవద్దని ముద్దం నరసింహ యాదవ్ స్పష్టం చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తే ప్రజల ఆగ్రహాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. పేదలు, వృద్ధ మహిళలు, ఆడబిడ్డలు, నిరుద్యోగులు, సామాన్య ప్రజల హక్కుల కోసం బి.ఆర్.ఎస్. పార్టీ నిరంతరం పోరాడుతుందని, ప్రభుత్వం మెడలు వంచైన సంక్షేమ పథకాలను అమలు చేసే వరకు ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని ముద్దం నరసింహ యాదవ్ తేల్చిచెప్పారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ ఇజాజ్,




డివిజన్ అధ్యక్షులు ఇర్ఫాన్, సెక్రటరీ హరినాథ్, గడ్డం నర్సింగ్ రావు, మహిళ అధ్యక్షురాలు లలిత గౌడ్, ఖదీర్, సీనియర్ మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామ స్థాయి నుంచి పార్టీ నిర్మాణం

**అజ్మీర తండా గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడిగా బానోతు రమేష్**

**యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా అజ్మీర వీరన్న సోనియా**

**నర్సింహులపేట, ఆగస్టు 17 (హైదరాబాద్ పల్స్ ప్రతినిధి):**
మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలంలోని అజ్మీర తండాలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సర్పంచ్ అజ్మీర సేవ్య నాయక్, ఉప సర్పంచ్ నరేష్ నాయక్ అధ్యక్షతన పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన సభ్యులతో సమావేశం నిర్వహించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బొబ్బ సోమిరెడ్డి, సమన్వయ కమిటీ చైర్మన్ దస్రు నాయక్, సర్పంచ్ అజ్మీర సేవ్య నాయక్, ఉప సర్పంచ్ నరేష్ నాయక్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో సభ్యులందరి సమ్మతితో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడిగా బానోతు రమేష్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా అజ్మీర వీరన్న సోనియాను ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా అజ్మీర సేవ్య, ప్రధాన కార్యదర్శిగా అజ్మీర మురళి, కార్యదర్శిగా భూక్యా యాకుబ్, కోశాధికారిగా అజ్మీర రామ్మూర్తి, అధికార ప్రతినిధిగా భానోతు చంటి, సామాజిక మాధ్యమాల సమన్వయకర్తగా అజ్మీర్ బద్రును ఎన్నుకున్నారు. మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా లూనావతు లక్ష్మి, ఎస్సీ విభాగం అధ్యక్షుడిగా ఈదుల వెంకన్న, ఎస్టీ విభాగం అధ్యక్షుడిగా భానోతు చంటి, బీసీ విభాగం అధ్యక్షుడిగా ఓర్రె సోమలింగం, రైతు కాంగ్రెస్ ప్రతినిధిగా బానోతు సోమ్లు, సేవాదళ్ ప్రతినిధిగా అజ్మీర శ్రీను, ఎన్ఎస్‌యూఐ ప్రతినిధిగా భానోతు శ్రీపాల్ ఎంపికయ్యారు. బూత్ అధ్యక్షుడిగా బానోతు మోహన్, బూత్ ఉపాధ్యక్షుడిగా అజ్మీర వీరన్న రాములు, ప్రధాన కార్యదర్శిగా భానోతు రవి, కార్యదర్శిగా లూనావత్ రాజు, సామాజిక మాధ్యమాల సమన్వయకర్తగా అజ్మీర రెడ్డిని ఎన్నుకున్నారు. ఈ



సందర్భంగా నూతన గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు బానోతు రమేష్ మాట్లాడుతూ గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల సహకారంతో పార్టీని మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు చేరువ చేయడంతో పాటు గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల సమన్వయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువజన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


# ప్రధాన రహదారిపై వారాంతపు సంతను తొలగించాలి అని డిప్యూటీ కమిషనర్‌కు వినతిపత్రం

**కుత్బుల్లాపూర్, ఆగష్టు 17, హైదరాబాద్ పల్స్ న్యూస్ :**
కుత్బుల్లాపూర్ ట్రాఫిక్ సమస్యపై వినతిపత్రం సమర్పించిన బీఆర్ఎస్ నాయకులు వీరారెడ్డి నరేందర్ రెడ్డి జీడిమెట్ల సుచిత్ర, కుత్బుల్లాపూర్ ప్రధాన రహదారిలోని కృష్ణానగర్, జయరాంనగర్ ప్రాంతంలో ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న వారాంతపు సంత కారణంగా తీవ్ర ట్రాఫిక్ సమస్య ఏర్పడుతోందని జీడిమెట్ల 132వ డివిజన్ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వీరారెడ్డి నరేందర్ రెడ్డి తెలిపారు. ఈ సమస్యపై సోమవారం నాడు ప్రజావాణిలో జీసీఎంసీ డిప్యూటీ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించిన వీరారెడ్డి నరేందర్ రెడ్డి, ప్రధాన రహదారిపై నిర్వహిస్తున్న వారాంతపు సంతను తొలగించి, ప్రత్యామ్నాయ ప్రదేశాన్ని కేటాయించాలని కోరారు. ప్రతి ఆదివారం సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు సంత కారణంగా ప్రధాన రహదారిపై వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోందన్నారు. వ్యాపారులు, కొనుగోలుదారులు రహదారిని ఆక్రమించడంతో ద్విచక్ర వాహనాలు, కార్లు, భారీ వాహనాలు ట్రాఫిక్‌లో చిక్కుకుంటున్నాయని పేర్కొన్నారు ముఖ్యంగా అంబులెన్స్‌లు, అత్యవసర సేవల వాహనాలు సైతం ట్రాఫిక్‌లో చిక్కుకునే పరిస్థితి ఏర్పడటం ఆందోళనకరమని వీరారెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. ప్రజల భద్రత, సౌకర్యం, సురక్షిత రాకపోకలను దృష్టిలో ఉంచుకుని అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు వారాంతపు సంత నిర్వహణకు అనువైన ప్రత్యామ్నాయ స్థలాన్ని గుర్తించి ఇకపై అక్కడే సంత నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రధాన రహదారిపై ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా అధికారులు తగిన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రాముడు యాదవ్, మహిళా నాయకురాలు ఇందిరా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# చిన్నారి కశ్విక వైద్యానికి మానవతా చేయూత.. రూ.10 వేల ఆర్థిక సాయం

**హైదరాబాద్ పల్స్, ఆగస్టు 17, ఖమ్మం జిల్లా ప్రతినిధి :**
అనారోగ్యంతో చికిత్స పొందుతున్న చిన్నారి కశ్విక వైద్యానికి ఖమ్మం నగరానికి చెందిన కూరగాయల వ్యాపారి తోట రామారావు మానవతా దృక్పథంతో అండగా నిలిచారు. చిన్నారి అనారోగ్య పరిస్థితి, కుటుంబం ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందుల గురించి తెలుసుకున్న ఆయన తన వంతు బాధ్యతగా రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. చిన్నారి వైద్య చికిత్సకు రోజురోజుకూ ఖర్చులు పెరుగుతున్న నేపథ్యంలో కుటుంబ సభ్యులు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న తోట రామారావు వెంటనే స్పందించి చిన్నారి తండ్రి కంపాటి రవీందర్‌ను ఫోన్‌లో సంప్రదించారు. కశ్వికకు ప్రస్తుతం అందుతున్న వైద్యం, ఆరోగ్య పరిస్థితి, చికిత్సకు అవుతున్న ఖర్చులతో పాటు కుటుంబ పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆపదలో ఉన్న కుటుంబానికి ఆర్థిక అండతో పాటు మానసిక ధైర్యం కూడా అవసరమనే ఉద్దేశంతో రామారావు రూ.10 వేల సాయం అందించారు. చిన్నారి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, వైద్య చికిత్స కొనసాగుతున్న సమయంలో కుటుంబం అధైర్యపడవద్దని భరోసా ఇచ్చారు. అవసరమైన సమయంలో తనకు చేతనైన సహాయం అందించేందుకు ముందుంటానని తెలిపారు. అంతేకాకుండా త్వరలోనే పిండిప్రోలుకు వచ్చి చిన్నారి కశ్వికను స్వయంగా



పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుంటానని కుటుంబ సభ్యులకు చెప్పారు. వైద్య ఖర్చుల భారంతో సతమతమవుతున్న కుటుంబానికి ఈ సాయం కొంత ఉపశమనాన్ని కలిగించింది. చిన్నారి కశ్విక వైద్యానికి ఇప్పటికే పలువురు తమకు తోచినంతగా సహాయం అందిస్తున్నప్పటికీ, చికిత్స పూర్తయ్యే వరకు మరింత ఆర్థిక సహాయం అవసరమని కుటుంబ సభ్యులు పేర్కొంటున్నారు. చిన్నారి ఆరోగ్యం కోసం సమాజంలోని దాతలు, మానవతావాదులు ముందుకు వచ్చి తమ వంతు సహకారం అందిస్తే వైద్య ఖర్చుల భారాన్ని తగ్గించేందుకు ఎంతో ఉపయోగపడుతుందని స్థానికులు కోరుతున్నారు. ఆపదలో ఉన్న కుటుంబాన్ని పలకరించడం, వారి పరిస్థితిని తెలుసుకోవడం, ఆర్థికంగా చేయూతనివ్వడంతో పాటు ధైర్యం చెప్పడం ద్వారా తోట రామారావు మానవత్వాన్ని చాటుకున్నారని పలువురు అభినందించారు. కష్టకాలంలో ఒక చిన్న సహాయం కూడా బాధిత కుటుంబానికి ఎంతో పెద్ద అండగా నిలుస్తుందని, కశ్విక వైద్యం కోసం మరింత మంది దాతలు ముందుకు రావాలని వారు ఆకాంక్షించారు.





# శ్రీ నాగ దేవత ఆలయంలో కళ్యాణ మహోత్సవం

## ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే శ్రీగణేష్

**ఆగష్టు 17, తిరుమలగిరి (హైదరాబాద్ పల్స్ ప్రతినిధి):**
శ్రావణ మాసంలో పవిత్రమైన నాగుల పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని 7వ వార్డులోని తిరుమలగిరి సెంట్రల్ బ్యాటరీలోని శ్రీ నాగ దేవత ఆలయంలో సోమవారం వైభవంగా నిర్వహించిన కళ్యాణోత్సవంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వేదపండితులు ఆయనకు తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వచనాలు పలికారు. కంటోన్మెంట్ నియోజకవర్గ ప్రజలంతా నాగదేవత దివ్య ఆశీస్సులతో సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజలలో సామరస్యాన్ని, ప్రశాంతతను నింపుతాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మురళీ ముదిరాజ్, సంకి రవీందర్, శ్యామ్, శ్రీనివాస్, కృష్ణ,స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# ఎస్సైని సన్మానించిన కురారం సర్పంచ్, ఉప సర్పంచ్




**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 17, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట ఎస్సైగా పదవి బాధ్యతలు స్వీకరించిన ఎస్సై తఖియుద్దీన్ ని సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించిన కుర్రారం గ్రామ సర్పంచ్ బొడ్డు భాస్కర్, ఉప సర్పంచ్ రావి కొండల్ రెడ్డి, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, పాండవుల బసవరాజు గౌడ్, కత్తుల అంజిరెడ్డి, ఎర్రగుంట ప్రభాకర్ పల్లపు వెంకట్ నర్సయ్య, రాగుల బాలయ్య, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పాండవుల లింగయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# యాదాద్రి భువనగిరి జిల్లాలో పిఎసి సమావేశం





**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 17, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని న్యూ వివేర హోటల్‌లో యాదాద్రి భువనగిరి, నల్లగొండ, సూర్యాపేట జిల్లాల కాంగ్రెస్ పార్టీ (పిఎసి) రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి శ్రీమతి మీనాక్షి నటరాజన్ హాజరయ్యారు. మూడు ఉమ్మడి జిల్లాల పరిధిలో పార్టీ సంస్థాగత బలోపేతం, రాజకీయ పరిస్థితులు, ప్రజా సమస్యలు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడం తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రోడ్లు--భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ శాఖ, ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇన్‌చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సమావేశంలో పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడంతో పాటు, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సమావేశంలో నాయకులు సూచించారు.

# వందేమాతర గేయాన్ని అవమానించారు.. కాంగ్రెస్ క్షమాపణ చెప్పాలి: రాంచందర్‌రావు

**ఓబీసీల హక్కులను కాంగ్రెస్ విస్మరిస్తోంది.**

**మోదీ ప్రభుత్వం ఓబీసీల సాధికారతకు కృషి చేస్తోంది.**



**హైదరాబాద్, ఆగస్టు 17 (హైదరాబాద్ పల్స్ న్యూస్):** వందేమాతర గేయానికి కాంగ్రెస్ నాయకత్వం అవమానం కలిగించిందని, దీనిపై కాంగ్రెస్ పార్టీ దేశ ప్రజలకు, వందేమాతర రచయిత బంకించంద్ర చటర్జీ అమరాత్మకు క్షమాపణ చెప్పాలని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు డిమాండ్ చేశారు. సోమవారం నాంపల్లిలోని బీజేపీ కార్యాలయంలో జరిగిన ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు.స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వందేమాతరం ఆలపించే సమయంలో కాంగ్రెస్ నాయకత్వం వ్యవహరించిన తీరు బాధాకరమని రాంచందర్‌రావు విమర్శించారు. కేరళ అసెంబ్లీలోనూ వందేమాతరం ఆలపించలేదని, ఇది దేశాన్ని అవమానించడమేనని అన్నారు.కాంగ్రెస్ పార్టీ చారిత్రకంగా ఓబీసీలను విస్మరిస్తోందని ఆరోపించారు. తెలంగాణలో బీసీ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో ఉన్న రాష్ట్రాల్లో ఒక్క ఓబీసీ ముఖ్యమంత్రి కూడా లేరని పేర్కొన్నారు.ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఓబీసీల సాధికారత కోసం పలు కార్యక్రమాలు చేపడుతోందని రాంచందర్‌రావు తెలిపారు. పీఎం విశ్వకర్మ యోజనతో పాటు జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్‌కు రాజ్యాంగబద్ధ హోదా కల్పించిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జాతీయ ఓబీసీ మోర్చా అధ్యక్షుడు డా. కె. లక్ష్మణ్, తెలంగాణ ఓబీసీ మోర్చా అధ్యక్షుడు ఆనంద్ గౌడ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌ది 'ఇటలీ నేషనల్ కాంగ్రెస్'.. బండి సంజయ్

**వందేమాతరం అవమానంపై రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలి.**



**హైదరాబాద్ పల్స్ న్యూస్,తిరుపతి, ఆగస్టు 17:** దేశం నుంచి కాంగ్రెస్, ఎంఐఎంలను తరిమికొట్టాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. తిరుపతిలో మీడియాతో మాట్లాడుతూ.. వందేమాతరం గీతాన్ని అవమానించడం సిగ్గుచేటని విమర్శించారు. కాంగ్రెస్‌ది 'ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ కాదు.. ఇటలీ నేషనల్ కాంగ్రెస్' అంటూ ఎద్దేవా చేశారు.వందేమాతరం చరిత్రను కాంగ్రెస్ నేతలు తెలుసుకోవాలని సూచించారు. వందేమాతరంపై కాంగ్రెస్ వైఖరికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.బీజేపీ, బీఆర్ఎస్ ఎప్పటికీ ఒక్కటి కావని, కాంగ్రెస్–బీఆర్ఎస్ మధ్య లోపాయికారీ ఒప్పందం ఉందని ఆరోపించారు. బీఆర్ఎస్ అవినీతి కేసులు కాంగ్రెస్‌కు ఏటీఎంలా మారాయని విమర్శించారు. తెలంగాణలో బీజేపీ ఒంటరిగా పోటీ చేసి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

**సీఆర్పీఎఫ్ భవనాలు ప్రారంభం**

తిరుపతిలో సీఆర్పీఎఫ్‌కు నూతనంగా నిర్మించిన ఆఫీసర్స్ మెస్, సబార్డినేట్ మెస్, రిక్రియేషన్ క్లబ్, స్టోర్ తదితర భవనాలను బండి సంజయ్ ప్రారంభించారు. దేశ భద్రత కోసం ప్రాణాలను పణంగా పెట్టి విధులు నిర్వహిస్తున్న సీఆర్పీఎఫ్ జవాన్లకు ప్రపంచస్థాయి మౌలిక వసతులు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు.

విలేకరులు కావలెను
హైదరాబాద్ పల్స్ జాతీయ తెలుగు దినపత్రిక
"ఎంతకైనా తెగిస్తాం... ప్రజల గొంతుకై నిలుస్తాం" అనే నినాదంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రారంభించిన హైదరాబాద్ పల్స్ జాతీయ దినపత్రికకు తెలుగు రాష్ట్రాలలోని అన్ని మండల, నియోజకవర్గాల, జిల్లాల వ్యాప్తంగా విలేకరులు కావలెను. * సీనియర్లకు ప్రాధాన్యత కలదు.
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్
- Dr. RAHUL KUMAR 9989834020
- K. Naveen Kumar 94406 53413
www.hyderabadpulse.com HyderabadPulse @hyderabad

# చిన్నారి కశ్విక వైద్యానికి దాతల చేయూత.. మరింత మంది ముందుకు రావాలి

**రూ.76 వేల ఆర్థిక సాయం అందజేత**

**చిన్నారి ప్రాణాలను కాపాడేందుకు మానవతా హృదయాలతో స్పందించాలి.**



**హైదరాబాద్ పల్స్, ఆగస్టు 17, ఖమ్మం జిల్లా ప్రతినిధి:** ఖమ్మం జిల్లా తిరుమలయపాలేం మండలం పిండిప్రోలు గ్రామంలో అనారోగ్యంతో వైద్య చికిత్స పొందుతున్న చిన్నారి కశ్వికకు దాతలు అండగా నిలిచారు. చిన్నారి వైద్య ఖర్చుల కోసం పలువురు దాతల నుంచి సేకరించిన రూ.76 వేల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. కష్టకాలంలో కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు, చిన్నారి చికిత్స కొనసాగించేందుకు దాతల సహాయం కొంత ఊరటనిచ్చింది. చిన్నారి కశ్విక ఆరోగ్య పరిస్థితి, చికిత్సకు అవుతున్న ఖర్చులు, కుటుంబం ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను తెలుసుకున్న దాతలు మానవతా దృక్పథంతో స్పందించారు. తమకు సాధ్యమైనంత మేరకు విరాళాలు అందించి చికిత్సకు చేయూతనిచ్చారు. అయితే చిన్నారి వైద్య చికిత్స పూర్తయ్యే వరకు కుటుంబానికి మరింత ఆర్థిక సహాయం అవసరమయ్యే పరిస్థితి ఉండటంతో ఇంకా దాతలు ముందుకు వచ్చి తమ వంతు సహకారం అందించాల్సిన అవసరం ఉంది. చిన్నారి కోసం మరింత మంది స్పందించాలి ఈ సందర్భంగా మంద ప్రకాష్, డీఎస్ శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న చిన్నారి కుటుంబానికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అన్నారు. ఇప్పటికే రూ.76 వేల సాయం అందించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. అయితే వైద్య చికిత్స కొనసాగుతున్నందున కుటుంబానికి ఇంకా ఆర్థిక సహాయం అవసరమని పేర్కొన్నారు. చిన్నారి ఆరోగ్యం కోసం మరింత మంది దాతలు, సేవా సంస్థలు, మానవతావాదులు ముందుకు వచ్చి తమకు తోచినంత సహాయం అందించాలని కోరారు. సాయం చేసే మొత్తం చిన్నదా, పెద్దదా అన్నది ముఖ్యం కాదని.. ఆపదలో ఉన్న కుటుంబానికి సరైన సమయంలో అందే ప్రతి రూపాయి విలువైనదేనని తెలిపారు. ఒక చిన్నారి అనారోగ్యంతో పోరాడుతున్న సమయంలో ఆ కుటుంబం ఒంటరిగా పోరాడాల్సిన పరిస్థితి రాకుండా సమాజం మొత్తం అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. ఆర్థికంగా సహాయం చేయలేని వారు కూడా చిన్నారి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ ఇతరులకు విషయం తెలియజేయడం ద్వారా తమ వంతు సహకారం అందించవచ్చని తెలిపారు.

**మానవత్వమే మన బలం:**

వైద్య ఖర్చుల భారం కారణంగా ఏ కుటుంబం కూడా చికిత్స విషయంలో వెనుకడుగు వేయాల్సిన పరిస్థితి రాకూడదని, సమాజంలోని ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథంతో స్పందించాలని వారు కోరారు. కశ్విక చికిత్సకు అవసరమైన సహాయం అందించేందుకు మరింత మంది ముందుకు వస్తే కుటుంబానికి గొప్ప భరోసా లభిస్తుందని తెలిపారు. చిన్నారి కశ్విక త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకుని తల్లిదండ్రుల మధ్య సంతోషంగా ఉండాలని వారు ఆకాంక్షించారు. ఇప్పటికే సహాయం అందించిన దాతల సేవాభావాన్ని అభినందిస్తూ, కశ్విక వైద్యానికి మరింత మంది దాతలు ముందుకు వచ్చి ఆపన్నహస్తం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సతీష్, వెంకన్న, సక్రం తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యత లేకుండా పనులు చేస్తున్న కాంట్రాక్టర్లు..

**కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెట్టి బిల్లులు నిలిపివేయాలి**

**యాదగిరిగుట్టలో కాంట్రాక్టర్ల ఇష్టారాజ్యంగా పనులు..**

**అధికారులకు కాంట్రాక్టర్లు ఇచ్చే మూటలకు అమ్ముడుపోయి పనులలో అధికారుల పర్యవేక్షణ లోపం**

**బీజేపీ పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్**





**పర్యవేక్షించే అధికారులు ఎక్కడ?**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 17, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదగిరిగుట్ట పట్టణ బీజేపీ ఆధ్వర్యంలో యాదగిరిగుట్ట పట్టణంలోని పాత గుండ్లపాల్లి, అంగడి కింద ఉన్నటువంటి సిసి రోడ్, అమృత్ వాటర్ పైప్ లైన్ లను సోమవారం పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా యాదగిరిగుట్ట బీజేపీ పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్ మాట్లాడుతూ... కేంద్రం పట్టణ అభివృద్ధి కోసం 25 కోట్లు సీసీ రోడ్ ల కోసం తాగునీటి కోసం 40 కోట్లను అమృత్ స్కీమ్ లో భాగంగా కేటాయించడం జరిగింది యాదగిరిగుట్టలో కాంట్రాక్టర్లది ఇష్టారాజ్యంగా నడుస్తుంది వీళ్ళు పెద్ద పెద్ద నాయకులకు బినామీలుగా ఉండి చేసినటువంటి పనులలో నాణ్యత లేకుండా పనులు చేస్తున్నారు బాయ్స్ హాస్టల్ నుండి స్మశానవాటిక వరకు సిసి రోడ్ పోసి ఆరు నెలల సమయం కూడా కాలేదు. అప్పుడే భారీగా పగుళ్లు ఏర్పడ్డాయి రోడ్డుకు ఇరువైపుల మట్టి పోయాకపోవడం వల్ల వాహనదారులు తీవ్ర ఇబ్బంది ఎదుర్కోవడమే కాకుండా ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి అని అన్నారు. అలాగే పట్టణంలోని పలు ప్రాంతాల్లో కేంద్రం ఇచ్చినటువంటి అమృత్ స్కీమ్ లో భాగంగా 40 కోట్లతో పనులు చేస్తున్నారు ఆ యొక్క కాంట్రాక్టర్ కూడా సిసి రోడ్లు పగలగొట్టి ఏడాది గడుస్తున్నా కూడా ప్యాచ్ వర్క్ చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు అవసరం లేని చోట కూడా సీసీ రోడ్లు పగలగొట్టి పైపులు వేయడం జరిగింది వీళ్లను పర్యవేక్షించాల్సిన అధికారులు కూడా వ్యవహరిస్తూ వారిచ్చేటువంటి మూటలకు అమ్ముడుపోయి ఈ రోజు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణం మేల్కొని ఆ యొక్క కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెట్టి బిల్లులు నిలిపియాలని డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు శ్యామ్ సుందర్, బెలిదే అశోక్, జిల్లా కౌన్సిల్ మెంబర్ ఆకుల చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శులు నరేష్, సురేష్, ఉపాధ్యక్షులు మిర్యాల కృష్ణ, కర్ణ, దొమ్మాట నరేష్ ,బోడ బుచ్చి బాబు, అలుల దేవేందర్, వంశీ, బుదారం రమేష్, కాలూరి విజయ్, లక్షయ్య, శ్రీశైలాం, వంశీ, చందు, శ్యామ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# భారీ ఉగ్రకుట్ర భగ్నం.. అమిత్ షా కీలక ప్రకటన

**స్వాతంత్ర్య దినోత్సవానికి ముందు కుట్రను అడ్డుకున్న భద్రతా దళాలు**

**న్యూఢిల్లీ, ఆగస్టు 17 (హైదరాబాద్ పల్స్ ప్రతినిధి):** స్వాతంత్ర్య దినోత్సవానికి ముందు దేశంలో భారీ ఉగ్రకుట్రకు పాల్పడేందుకు జరిగిన ప్రయత్నాన్ని భగ్నం చేసినట్లు కేంద్ర హోంమంత్రి అమిత్ షా తెలిపారు. పాకిస్థాన్ గూఢచార సంస్థ మద్దతుతో పనిచేస్తున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న 'షాజాద్ భట్టి నెట్‌వర్క్'కు సంబంధించిన దాడుల ప్రణాళికను భద్రతా దళాలు అడ్డుకున్నాయని వెల్లడించారు.ఈ మేరకు సామాజిక మాధ్యమం ద్వారా అమిత్ షా వివరాలు వెల్లడించారు. నెట్‌వర్క్‌కు సంబంధం ఉన్నట్లు అనుమానిస్తున్న సుమారు 200 మందిని అరెస్టు చేసినట్లు తెలిపారు. దేశంలోని 14 రాష్ట్రాల్లో అత్యంత భద్రత కలిగిన ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఉగ్రవాదాన్ని ఏమాత్రం సహించని విధానంలో భాగంగా భారత భద్రతా దళాలు అత్యుత్తమ ప్రతిభ కనబరిచాయని అమిత్ షా అన్నారు. దేశంలో విధ్వంసకర దాడులకు పాల్పడేందుకు రూపొందించిన ప్రణాళికలను భద్రతా దళాలు సమర్థంగా తిప్పికొట్టినట్లు తెలిపారు.

**భారీగా ఆయుధాలు స్వాధీనం**

తనిఖీల సందర్భంగా భారీగా ఆయుధాలు, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. పేలుడు పరికరాలు, పాకిస్థాన్ ఆయుధ కర్మాగారాల గుర్తులు ఉన్నట్లు చెబుతున్న గ్రెనేడ్లు, తుపాకులు, సజీవ తూటాలు, గూఢచర్యానికి ఉపయోగించే నిఘా కెమెరాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ నెట్‌వర్క్ గతంలో పలు ఉగ్రవాద కార్యకలాపాలతో సంబంధం కలిగి ఉన్నట్లు



దర్యాప్తులో గుర్తించినట్లు అధికారులు పేర్కొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవానికి ముందు జరిగిన ఈ భారీ చర్యతో దేశంలో విధ్వంసానికి జరిగిన కుట్రను సమర్థంగా అడ్డుకున్నామని భద్రతా వర్గాలు తెలిపాయి.

# గాయత్రి జ్ఞాన మందిరంలో లక్ష బిల్వాపత్రార్చన పూజ

**బిల్వా పత్రాలతో స్వామి వారికీ ప్రత్యేక పూజలు**

**ఆగష్టు 17, స్వర్ణదామా నగర్, హైదరాబాద్ పల్స్ న్యూస్ :**

సికింద్రాబాద్ పరిధిలోని ఓల్డ్ బోయినపల్లి డివిజన్ లోని స్వర్ణ దామా నగర్ లోని గాయత్రీ జ్ఞాన మందిరంలో శ్రావణ మాసంలో మొదటి సోమవారం సందర్భంగా సిద్ధి మహా కాళేశ్వర్ స్వామి వారికి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో లక్ష బిల్వాపత్రార్చన భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ, పూజారులు మాట్లాడుతూ శ్రీ సిద్ధి మహా కాళేశ్వర్ స్వామి వారి అనుగ్రహం కరుణ కటాక్షాలు కలగాలని ప్రజలందరు, భక్తులందరు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో, ఐశ్వర్యం, శాంతి కలగాలని కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో గాయత్రి జ్ఞాన మందిరం పూజారులు రాజేశ్వర్, శైలేంద్ర, మధుసూదన్ రెడ్డి, జంజీరాల సురేష్ , లింగం, సుజిత్ రెడ్డి, శ్రీధర్, మహేష్ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి

**పాత్రికేయుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి.**
**మంత్రి పొంగులేటిని కలిసిన టీడబ్ల్యూజేఎఫ్ నేతలు**

**హైదరాబాద్, ఆగస్టు 17, హైదరాబాద్ పల్స్ ప్రతినిధి :** జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కేటాయింపుపై రాష్ట్ర ప్రభుత్వం తన విధానాన్ని స్పష్టంగా ప్రకటించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) డిమాండ్ చేసింది. సుప్రీంకోర్టు తీర్పును సాకుగా చూపుతూ అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపులో జాప్యం చేయడం సరికాదని ఫెడరేషన్ నాయకులు పేర్కొన్నారు. సోమవారం టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ తదితరులు సచివాలయంలో రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి జర్నలిస్టుల సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని మంత్రికి సమర్పించారు.

**కేబుల్, ఐపీ న్యూస్ ఛానళ్లకు అక్రెడిటేషన్ ఇవ్వాలి**

రాష్ట్రంలోని అన్ని కేబుల్ టీవీ న్యూస్ ఛానళ్లకు వెంటనే అక్రెడిటేషన్ కార్డులు మంజూరు చేయాలని టీడబ్ల్యూజేఎఫ్ నేతలు కోరారు. అదే విధంగా ఇంటర్నెట్ ప్రోటోకాల్ (ఐపీ) ఆధారిత న్యూస్ ఛానళ్లకు కూడా అక్రెడిటేషన్ సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. కేబుల్ ఛానళ్లకు జిల్లాస్థాయిలో నాలుగు, రాష్ట్రస్థాయిలో 12 అక్రెడిటేషన్ కార్డులు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు.

**జర్నలిస్టులందరికీ హెల్త్ కార్డులు**

అక్రెడిటేషన్ కార్డులు మంజూరవుతున్నప్పటికీ జర్నలిస్టులకు హెల్త్ కార్డుల విషయంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఫెడరేషన్ నాయకులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వ ఉద్యోగులకు అందిస్తున్న తరహాలో అర్హులైన జర్నలిస్టులందరికీ హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, ప్రైవేట్,



కార్పొరేట్ ఆస్పత్రుల్లో ఉచిత వైద్య చికిత్స అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

**అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు**

**సుప్రీంకోర్టు తీర్పుతో సంబంధం లేకుండా ప్రభుత్వం** చట్టపరమైన మార్గాలను పరిశీలించి అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని టీడబ్ల్యూజేఎఫ్ నేతలు కోరారు. విధి నిర్వహణలో లేదా ఇతర కారణాలతో మరణించిన జర్నలిస్టుల కుటుంబాలను కూడా ఈ పథకంలో పరిగణనలోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన జర్నలిస్టులను గుర్తించి వారికి ప్రత్యేకంగా సహాయం, సంక్షేమ చర్యలు అందించాలని కోరారు.

**ప్రకటనల పెండింగ్ బిల్లులు చెల్లించాలి**

చిన్న, మధ్యతరహా పత్రికలకు గత రెండేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ప్రభుత్వ ప్రకటనల బిల్లులను వెంటనే చెల్లించాలని నాయకులు డిమాండ్ చేశారు. చిన్న, మధ్యతరహా పత్రికలను ప్రభుత్వ ప్రకటనల ఎంపానెల్‌మెంట్‌లో చేర్చి వాటి మనుగడకు సహకరించాలని కోరారు.

**రిటైర్డ్ జర్నలిస్టులకు పెన్షన్**

సీనియర్, రిటైర్డ్ జర్నలిస్టుల కోసం ప్రత్యేక పెన్షన్ పథకాన్ని ప్రవేశపెట్టి అమలు చేయాలని ఫెడరేషన్ కోరింది. జర్నలిస్టుల పిల్లలు ఎంతవరకు చదువుకున్నా ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో ఉచిత విద్య అందించేలా ప్రభుత్వం ప్రత్యేక జీవో జారీ చేయాలని విజ్ఞప్తి చేసింది. అలాగే జర్నలిస్టులందరికీ ఉచిత జీవిత బీమా సౌకర్యం కల్పించాలని, జర్నలిస్ట్ మరణించిన సందర్భంలో వారి కుటుంబానికి రూ.10 లక్షల బీమా పరిహారం అందించే విధంగా పథకాన్ని అమలు చేయాలని కోరారు. జర్నలిస్టుల సమస్యలను సానుకూలంగా పరిశీలించి, వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చినట్లు ఫెడరేషన్ నాయకులు తెలిపారు. మంత్రి పొంగులేటిని కలిసిన వారిలో టీడబ్ల్యూజేఎఫ్ జాతీయ కౌన్సిల్ సభ్యుడు కుంచం శ్రీనివాస్, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ వి.రవికుమార్, కో-కన్వీనర్లు ఆర్.శ్రీనివాస్ గౌడ్, ఎస్.రవికుమార్ తదితరులు ఉన్నారు.

# భువనగిరి రోటరీ క్లబ్ ఆఫ్ సెంట్రల్ ఆధ్వర్యంలో వీల్ చైర్లు పంపిణీ



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 17, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని వైయస్సార్ గార్డెన్ లో మెంబర్షిప్ రీజినల్ చైర్మన్ కాకతీయ - కెపాల్ బోన్ సెట్టింగ్ సెంటర్ ఔషపూర్ రొ. డాక్టర్ ఎంపల్ల బుచ్చిరెడ్డి సౌజన్యంతో 30 వేల రూపాయల గల అంగ వికలాంగులకు వీల్ చైర్లు పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అసిస్టెంట్ గవర్నర్ రొటేరియన్ పక్కిరు కొండల్ రెడ్డి, రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి సెంట్రల్ అధ్యక్షులు ఎంఏ రహీం హాజరై వారికి వీల్ చైర్లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భవిష్యత్తులో అనేక కార్యక్రమాలు చేపడతామని నిరుపేద కుటుంబాలకు ఈ క్లబ్ ఎప్పుడు వారికి అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రొటేరియన్ బద్దం శ్రీనివాస్ రెడ్డి కార్యదర్శి, రొటేరియన్ కే.పద్మా రెడ్డి కోశాధికారి, జిల్లాల కొండల్ రెడ్డి మాజీ అధ్యక్షులు, కౌన్సిలర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# నల్లవాగు నీటిని వెంటనే పంటలకు విడుదల చేయాలి

**కళ్యాణ లక్ష్మి పథకాన్ని యథావిధిగా కొనసాగించాలి**

**సబ్ కలెక్టర్ ఉమా హారతికి వినతిపత్రం అందజేసిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి**



**నారాయణఖేడ్, ఆగస్టు 17 (హైదరాబాద్ పల్స్ ప్రతినిధి):** నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నల్లవాగు ప్రాజెక్టులో నీరు అందుబాటులో ఉన్నప్పటికీ రైతుల పంటలకు నీటిని విడుదల చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మాజీ శాసనసభ్యుడు మహారెడ్డి భూపాల్ రెడ్డి ఆరోపించారు. వెంటనే నల్లవాగు నీటిని పంటలకు విడుదల చేసి రైతులను ఆదుకోవాలని కోరుతూ సబ్ కలెక్టర్ ఉమా హారతికి వినతిపత్రం అందజేశారు. గత వారం రోజులుగా వర్షాలు లేకపోవడంతో నల్లవాగు ప్రాజెక్టు కింద సాగు చేసిన వరి పంటలకు నీటి కొరత ఏర్పడిందని భూపాల్ రెడ్డి తెలిపారు. ఇప్పటికే విత్తనాలు, ఎరువులు, కూలీల కోసం రైతులు భారీగా పెట్టుబడులు పెట్టారని, పంటలు ఎండిపోతాయేమోనని ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు. ప్రాజెక్టులో నీరు ఉన్నప్పటికీ పంటలకు విడుదల చేయకపోవడం రైతుల పట్ల తీవ్ర నిర్లక్ష్యమని ఆయన విమర్శించారు. పంటలు కీలక దశలో ఉన్న సమయంలో నీరు అందకపోతే రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని తెలిపారు. నల్లవాగు ప్రాజెక్టు నీటిని తక్షణమే విడుదల చేసి రైతుల పంటలను కాపాడాలని డిమాండ్ చేశారు.

**కళ్యాణ లక్ష్మిపై భూపాల్ రెడ్డి ఆగ్రహం**

కళ్యాణ లక్ష్మి పథకాన్ని కూడా ప్రభుత్వం యథావిధిగా కొనసాగించాలని భూపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయడంలో విఫలమవుతోందని విమర్శించారు. పేద కుటుంబాల్లో ఆడబిడ్డల వివాహాలకు అండగా నిలిచే కళ్యాణ లక్ష్మి పథకాన్ని ఎలాంటి కోతలు, షరతులు లేకుండా కొనసాగించాలని కోరారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేసి ప్రజల సమస్యలకు పరిష్కారం చూపాలని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే నియోజకవర్గంలోని రైతుల సమస్యలపై దృష్టి సారించాలని భూపాల్ రెడ్డి సూచించారు. రైతులకు సాగునీరు అందించడంతో పాటు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందన్నారు. నల్లవాగు ప్రాజెక్టు నీటిని తక్షణమే విడుదల చేయాలని, కళ్యాణ లక్ష్మి పథకాన్ని యథావిధిగా కొనసాగించాలని, ప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు చేయాలని మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం అవసరమైతే మరింత బలంగా పోరాడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితికి చెందిన ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి

**గౌడన్నలకు శుభాకాంక్షలు తెలిపిన బైరి విశ్వనాథం గౌడ్, పూదరి సంతోష్ కుమార్ గౌడ్**



**హైదరాబాద్, ఆగస్టు 17 (హైదరాబాద్ పల్స్ ప్రతినిధి):** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి సందర్భంగా గౌడ సంఘాల ప్రతినిధులు, గౌడన్నలకు సర్వాయి పాపన్న మోకుదెబ్బ గౌడ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బైరి విశ్వనాథం గౌడ్, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు పూదరి సంతోష్ కుమార్ గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు. సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా పోరాడి అణగారిన వర్గాల ఆత్మగౌరవం కోసం కృషి చేసిన మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని వారు కొనియాడారు. సమానత్వం, సామాజిక న్యాయం, ప్రజల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై మంగళవారం జరగనున్న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కాంస్య విగ్రహావిష్కరణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. గౌడ సంఘాల ప్రతినిధులు, గౌడన్నలు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు జక్కే వీరాస్వామి గౌడ్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.

# తాజ్ పూర్ గ్రామాన్ని సందర్శించిన స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ్ కమీషనర్ బృందం

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 17, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం తాజ్పూర్ గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామంలోని అభివృద్ధి కార్యక్రమాలను, పలు వ్యవస్థలను పరిశీలించిన అధికారులు ఉదయం 7:00 గంటల నుండి తాజ్ పూర్ గ్రామంలో పిఎంయూ స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ్ లో భాగంగా కమీషనర్ అఫ్ హైదరాబాద్ పంచాయతీ రాజ్ విభాగం స్వచ్ఛ భారత్ యాదాద్రి భువనగిరి జిల్లా కో-ఆర్డినేటర్ మిర్యాల మురళి మరియు సంబంధిత అధికారులు ఆకస్మిక పర్యటన చేసారు. అందులో భాగంగా ముందుగా మంకీ ఫుడ్ కోర్ట్ (వానర పండ్ల తోట)ను సందర్శించడం జరిగింది. తదుపరి పల్లెప్రకృతి వనం నర్సరీ, అవెన్యూ ప్లాంటేషన్, రోడ్డు కు ఇరువైపులా విఐపి ప్లాంటేషన్ ను పరిశీలించి మొక్కల పెంపకం గురించి సూచనలు, నిర్వహణకై సరైన పద్ధతులు వివరించడం జరిగింది. మరియు వారు గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించి ఇటీవల పునరద్దరణ చేయబడిన అధునాతన సౌకర్యాలు, కంప్యూటర్ ల్యాబ్, నాణ్యమైన విద్యా ప్రమాణాలు, అదే విదంగా పాఠశాలలో వర్షపు నీరు వృధా కాకుండ ఏర్పాటు చేసిన హార్వెస్టింగ్ మ్యాజిక్ సోక్ పిట్ (ఇంకుడు గుంత) ఏర్పాటు మరియు కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసి ఆరోగ్యకరమైన సేంద్రియ కూరగాయల వాడకం వంటి ఆలోచనలను చూసి సర్పంచ్ ని అభినందించడం జరిగింది. తదుపరి గ్రామ డంపింగ్ యార్డును సందర్శించి అక్కడ 4రకాలుగా సూచించిన తడి చెత్త, పొడి చెత్త, శానిటరీ వ్యర్థాలు, ప్రత్యేక హానికర చెత్త విభజన ను, తడి చెత్తతో సేంద్రియ ఎరువు తయారు చేసి




గ్రామ సంపద పెంచే విధానం, ఇతర చెత్తలను సూచించిన విదంగా నిర్వీర్యం చేయడం వంటి పద్ధతులను పరిశీలించడం జరిగింది. తదుపరి గ్రామంలోని ప్రతి వార్డులో పర్యటించి విబిజి రాంజీ పథకం క్రింద జలసిరి కార్యక్రమంలో భాగంగా నిర్మాణం జరుగుతున్న ఇంటింటికి ఇంకుడు గుంతలను పరిశీలించి వాటి ప్రాముఖ్యతను గ్రామ ప్రజలకు వివరించడం జరిగింది. అదే విదంగా సర్పంచ్ వార్డులలో, ప్రధాన చౌరస్తాలలో ఏర్పాటు చేసిన క్వింటాలు సామర్థ్యం గల చెత్త సేకరణ డబ్బాలను వాటి నిర్వహణను ఎక్కడ ప్లాస్టిక్ లేని పరిసరాలను చూసి ప్రత్యేకంగా ప్రశంసించడం జరిగింది. అదేవిదంగా గ్రామంలో ఏర్పాటు చేసిన (కమ్యూనిటీ సోక్ పిట్ ) సామూహిక డ్రైనేజీ లైన్ ఇంకుడు గుంతను , ఇటీవల భూగర్భ జలాల వృద్ధికై ఏర్పాటు చేసిన గ్రామపంచాయతీ ఫారమ్ పాండ్ ను కూడా పరిశీలించడం జరిగింది. అదే విధంగా గ్రామ అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి అక్కడ విద్యార్థులు, బాలింతలు, గర్భిణీలకు అందవలసిన పౌష్టికహారం సరఫరా వివరాలను పరిశీలించడం జరిగింది. అంగన్వాడీ కేంద్రంలో కూడా ఏర్పాటు చేసిన



కిచెన్ గార్డెన్ ద్వారా పండించిన సేంద్రియ కూరగాయల వంట పిల్లలకు ఎంతో ఆరోగ్య కరమైన పద్ధతి అవలంబన పై పర్యటనలో భాగంగా అధికారులు సంతోషం వ్యక్తం చేసారు. తదుపరి గ్రామపంచాయతీ ఆవరణలో గల ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రంను సందర్శించి అక్కడి వైద్య సేవలు, మందుల పంపిణి, వ్యాక్సినేషన్ లకు సంబందించిన వివరాలు తెలుసుకున్నారు. చివరిగా గ్రామపంచాయతీ కార్యాలయంను సందర్శించి గ్రామానికి సంబంధించి పలు విషయాలను గౌరవ సర్పంచ్ ని పంచాయతీ కార్యదర్శిని అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ పర్యటనలో భాగంగా విచ్చేసిన అధికారులను సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ శాలువాతో సన్మానించి, మీరు మా గ్రామంలో పర్యటించి గ్రామాభివృద్ధికై ఎంతో విలువైన సలహాలు, సూచనలు చేసినందుకు గాను తాజ్ పూర్ గ్రామ ప్రజలందరి తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వారి వెంట సామాజిక వేత్త డా, ర్యాకల శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి నర్సింగ్ రావు, ఉపసర్పంచ్ వరిగంటి కృష్ణ, వార్డు సభ్యులు మహ్మద్ గాలిబీ యాకుబ్, షేక్ అహ్మద్, ఫీల్డ్ అసిస్టెంట్ రామస్వామి, కారోబార్ సుగుణాకర్, మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# సనత్ నగర్లో టిమ్స్ ప్రారంభోత్సవం

**పాల్గొన్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్**




**ఆగష్టు 17, ఎర్రగడ్డ, హైదరాబాద్ పల్స్ ప్రతినిధి :** డాక్టర్ మర్రి చెన్నారెడ్డి తెలంగాణా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (సనత్ నగర్ టిమ్స్) సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను సోమవారం రోజు ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డి ప్రారంభోత్సవం చేశారు. ఈ ప్రారంభోత్సవ వేడుకు అతిధులుగా హాజరైన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖలు, హైదరాబాద్ జిల్లా ఇంఛార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్, రహదారులు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యంపీలు, సహచర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ హాజరయ్యారు.

## నాలుగు నెలల్లో 22 మందికి మరణశిక్ష
### పది కేసుల్లో సంచలన తీర్పులు వెలువరించిన ఉత్తరప్రదేశ్ న్యాయమూర్తి




**ముజఫర్‌నగర్, ఆగస్టు 17 (హైదరాబాద్ పల్స్ ప్రతినిధి):** ఉత్తరప్రదేశ్‌లోని ముజఫర్‌నగర్ అదనపు జిల్లా, సెషన్స్ న్యాయస్థానం న్యాయమూర్తి రవి కుమార్ దివాకర్ వరుస సంచలన తీర్పులతో వార్తల్లో నిలిచారు. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి ఆగస్టు మధ్య పది కేసుల్లో తీర్పులు వెలువరించి 22 మందికి మరణశిక్ష విధించారు.హత్య, కిడ్నాప్, దోపిడీ వంటి అత్యంత తీవ్రమైన నేరాల్లో దోషులుగా తేలిన వారికి ఈ శిక్షలు విధించారు. ఆగస్టు 13న 12 ఏళ్ల నాటి హత్య కేసులో నలుగురికి మరణశిక్ష విధించగా, అంతకుముందు రోజు డబ్బు కోసం వ్యాపారిని కిడ్నాప్ చేసి హత్య చేసిన కేసులో ఒకరికి మరణశిక్ష విధించారు.ఏప్రిల్‌లో ఏడుగురికి, మేలో ఒకరికి, జూన్‌లో ఇద్దరికి, జూలైలో ఏడుగురికి, ఆగస్టులో ఐదుగురికి మరణశిక్ష విధించినట్లు సమాచారం. నేరాలు అత్యంత అరుదైన, తీవ్రమైనవిగా పరిగణించిన నేపథ్యంలో ఈ తీర్పులు వెలువడ్డాయి. అయితే సెషన్స్ న్యాయస్థానం విధించిన మరణశిక్ష అమలు కావాలంటే ఉన్నత న్యాయస్థానం ధ్రువీకరించాల్సి ఉంటుంది. నిందితులకు తీర్పులను సవాలు చేస్తూ ఉన్నత న్యాయస్థానాలు, సుప్రీంకోర్టును ఆశ్రయించే చట్టపరమైన అవకాశం కూడా ఉంటుంది. గతంలో బరేలీలో పనిచేసిన సమయంలోనూ రవి కుమార్ దివాకర్ 13 మందికి మరణశిక్ష విధించారు. దీంతో ఇప్పటివరకు ఆయన పదవీకాలంలో మొత్తం 35 మందికి మరణశిక్ష విధించినట్లు సమాచారం.

## ఉమ్మడి నల్గొండ జిల్లా పిఏసి సమావేశం
### నాయకులకు ఘన స్వాగతం... సన్మానం చేసిన మున్సిపల్ చైర్మన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్




**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 17, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** భువనగిరి ఉమ్మడి నల్గొండ జిల్లా పొలిటికల్ అఫైర్స్ కమిటీ పిఏసి సమావేశం భువనగిరి పట్టణంలోని న్యూ వివేరా హోటల్‌లో ఘనంగా జరిగింది.భువనగిరి జిల్లాకు సంబంధించిన అంశాలపై డీసీసీ అధ్యక్షులు, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా: ఏఐసీసీ తెలంగాణ ఇన్‌చార్జి శ్రీమతి మీనాక్షి నటరాజన్‌జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీ అడ్లూరి లక్ష్మణ్, పౌరసరఫరాలు, నీటి పారుదల శాఖ మంత్రి శ్రీ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి,రోడ్లు-భవనాలు ౚ సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హాజరయ్యారు.సన్మాన కార్యక్రమం సందర్భంగా యాదాద్రి డిసిసి అధ్యక్షులు బీర్ల ఐలయ్యని, ముఖ్య అతిథులను భువనగిరి పట్టణ మున్సిపల్ చైర్మన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్, టిపిసిసి మెంబర్ తంగళ్లపల్లి రవికుమార్, శాలువాలతో ఘనంగా సన్మానించారు.సమావేశంలో చర్చించిన ముఖ్యాంశాలు, పార్టీకి సంబంధించిన వివిధ కమిటీల ఏర్పాటు, తాజా రాజకీయ పరిస్థితులు, ఎస్ఐఆర్ ఫేజ్-2 కార్యాచరణ, పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట, ఆలేరు మున్సిపల్ చైర్మన్లు, పిఏసి చైర్మన్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జయ జయహే తెలంగాణ–వందేమాతరం నృత్యాలకు ట్రెడిషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్
### తెలంగాణ కళా జాగృతి ఫౌండేషన్, సంగీతిక కళానిలయం సంయుక్త ఆధ్వర్యంలో

**హైదరాబాద్, ఆగస్టు 17,హైదరాబాద్ పల్స్ ప్రతినిధి :** తెలంగాణ కళా జాగృతి ఫౌండేషన్,సంగీతిక కళానిలయం సంయుక్త ఆధ్వర్యంలో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో నిర్వహించిన “తెలంగాణ తల్లికి వందనం-భరతమాతకు అభివందనం” కార్యక్రమం హైదరాబాద్ లలిత కళాతోరణంలో ఘనంగా జరిగింది. వేలాది మంది చిన్నారులు ఒకే వేదికపై ఒకే సమయంలో “జయ జయహే తెలంగాణ”, “వందేమాతరం” గీతాలకు నృత్య ప్రదర్శనలు ఇవ్వడంతో లలిత కళాతోరణం సందడిగా మారింది.వందేమాతరం గీతానికి 150 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా, అలాగే భారత స్వాతంత్ర్యానికి 80 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా చిన్నారులు దేశభక్తి, తెలంగాణ స్ఫూర్తిని చాటుతూ నృత్యాలు చేశారు. ఈ అద్భుత దృశ్యాన్ని చూసిన ప్రేక్షకులు మంత్రముగ్ధులయ్యారు. వేలాది మంది చిన్నారులు ఒకే వేదికపై, ఒకే సమయంలో నృత్య ప్రదర్శన చేయడంతో ప్రముఖ ట్రెడిషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థ ఈ కార్యక్రమాన్ని రికార్డుకు ఎంపిక చేసింది.ఉదయం నుంచి సాయంత్రం వరకు లలిత కళాతోరణం కళాజాతరను తలపించింది. చిన్నారులు నృత్యాలు చేస్తుండగా తల్లిదండ్రుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. కార్యక్రమంలో భాగంగా పెయింటింగ్ పోటీలు నిర్వహించగా చిన్నారులు తమ ప్రతిభను చాటుతూ ఆకట్టుకునే చిత్రాలను వేశారు.కార్యక్రమం తొలి సెషన్‌లో దాదాపు 50 జాతీయ గీతాలను ఆలపించగా, మధ్యాహ్నం అనంతరం మరో 40 జాతీయ గీతాలకు చిన్నారులు నృత్య ప్రదర్శనలు ఇచ్చారు. వందలాది వీణలతో అందించిన సంగీతం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది.ముఖ్యఅతిథిగా పాల్గొన్న సరస్వతి ఉపాసకులు దైవజ్ఞ శర్మ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల ద్వారా చిన్నారుల్లో దేశం, రాష్ట్రం పట్ల భక్తి, అభిమానం పెంపొందుతాయని అన్నారు. రసమయి కళా సంస్థల అధినేత రాము తెలంగాణ కళా జాగృతి అధినేత పద్మా వెంకటేష్ చేస్తున్న కృషిని అభినందించారు.తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సలహా మండలి సభ్యులు దరువు ఎల్లన్న మాట్లాడుతూ “జయ జయహే తెలంగాణ”తో రాష్ట్ర భావనను, “వందేమాతరం”తో జాతీయ సమైక్యతను పెంపొందించేలా ఈ కార్యక్రమం సాగిందన్నారు. సలహా మండలి సభ్యులు దరువు అంజన్న మాట్లాడుతూ అందెశ్రీ అందించిన రాష్ట్ర గీతానికి ఈ కార్యక్రమం ద్వారా నిజమైన నివాళి లభించిందని, వేలాది మంది చిన్నారులు వందేమాతరం గీతానికి నృత్యాలు చేయడం హర్షణీయమన్నారు. సంగీతిక కళానిలయం అనిత ప్రియదర్శిని కార్యక్రమానికి చక్కటి వ్యాఖ్యానం అందించారు. కార్యక్రమాన్ని





విజయవంతం చేసిన అనిత ప్రియదర్శిని, పద్మా వెంకటేష్లను అతిథులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమానికి సహకరించిన రాందాస్ను కూడా సన్మానించారు. చిన్నారుల్లోని కళా ప్రతిభను వెలికితీసి లలిత కళాతోరణం వేదికపై ప్రదర్శించేలా కృషి చేసిన సంగీత, నృత్య గురువులను ముఖ్యఅతిథులు శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పాల్గొన్న వేలాది మంది చిన్నారులు, కళాకారులకు సంస్థ తరఫున సర్టిఫికెట్లను అందజేశారు.

## బీసీల ఓట్లు బలంగా ఉన్నా.. అధికారం మాత్రం అగ్రవర్ణాలకేనా?

**తెలంగాణలో బీసీల రాజ్యాధికారమే లక్ష్యం**

**‘సర్జికల్ స్ట్రైక్--59’లో కీలక గణాంకాల వెల్లడి**

**2028లో బీసీల జెండా ఎగరాలి**

**టీఆర్పీ చీఫ్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 17, తెలంగాణ బ్యూరో :** హైదరాబాద్, తెలంగాణలో బీసీల జనాభా, ఓటు బ్యాంకు బలం ఎక్కువగా ఉన్నప్పటికీ రాజకీయ అధికారం మాత్రం వారికి దక్కడం లేదని తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. బీసీల రాజ్యాధికారమే లక్ష్యంగా నిర్వహిస్తున్న ‘సర్జికల్ స్ట్రైక్-59’ కార్యక్రమంలో భాగంగా నాలుగు నియోజకవర్గాల రాజకీయ గణాంకాలను వివరించారు.మహేశ్వరం, ఎల్బీనగర్, పరిగి, తాండూరు నియోజకవర్గాల్లో బీసీల ఓటు శాతం గణనీయంగా ఉన్నప్పటికీ.. రాజకీయంగా బీసీలు ఎందుకు వెనుకబడుతున్నారనే అంశాన్ని మల్లన్న ప్రస్తావించారు. ప్రభుత్వాలు మారుతున్నా బీసీల రాజకీయ పరిస్థితుల్లో మాత్రం మార్పు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.మహేశ్వరం నియోజకవర్గంలో మొత్తం 5,46,654 మంది ఓటర్లు ఉండగా.. వారిలో సుమారు 2,83,540 మంది బీసీ ఓటర్లు ఉన్నారని మల్లన్న తెలిపారు. రెడ్డి సామాజిక వర్గానికి చెందిన ఓటర్లు సుమారు 43,429 మంది మాత్రమే ఉన్నప్పటికీ గత 15 ఏళ్లుగా రెడ్డి సామాజిక వర్గానికే చెందిన వారు ఎమ్మెల్యేలుగా కొనసాగుతున్నారని పేర్కొన్నారు. బీసీలలో రాజకీయ చైతన్యం పెరగకుండా వివిధ పార్టీల్లోని రెడ్డి నాయకత్వం ఏకమవుతోందని ఆరోపించారు.

**ఎల్బీనగర్‌లోనూ అదే పరిస్థితి**

ఎల్బీనగర్ నియోజకవర్గంలో సుమారు ఆరు లక్షల మంది ఓటర్లు ఉండగా.. అందులో 3,79,995 మంది బీసీ ఓటర్లు ఉన్నారని మల్లన్న పేర్కొన్నారు. రెడ్డి సామాజిక వర్గ ఓటర్లు సుమారు 47,172 మంది మాత్రమేనని తెలిపారు. బీసీ నాయకుడు మధు యాష్కీ గౌడ్ వంటి నేతలను రాజకీయంగా దెబ్బతీసేందుకు కుట్రలు జరిగాయని ఆరోపించారు. టికెట్ కేటాయింపులో జాప్యం వంటి పరిణామాలు బీసీ నాయకత్వాన్ని బలహీనపరిచే ప్రయత్నాల్లో భాగమేనని విమర్శించారు.

**పరిగిలో బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం ఎక్కడ?**

పరిగి నియోజకవర్గంలో సుమారు లక్షన్నర మంది బీసీ ఓటర్లు ఉన్నారని, వారిలో దాదాపు 68 వేల మంది ముదిరాజ్ ఓటర్లు ఉన్నారని మల్లన్న తెలిపారు. ఇంతటి బీసీ ఓటు బలం ఉన్నప్పటికీ 1985 నుంచి ఇప్పటి వరకు బీసీ ఎమ్మెల్యే లేకపోవడం ఆందోళనకరమన్నారు. కేవలం 13,781 మంది రెడ్డి ఓటర్లు ఉన్నప్పటికీ రాజకీయంగా ఆ వర్గానిదే ఆధిపత్యంగా కొనసాగుతోందని విమర్శించారు.

**తాండూరులోనూ బీసీలదే మెజారిటీ**

తాండూరు నియోజకవర్గంలో 1,35,653 మంది బీసీ ఓటర్లు ఉన్నారని మల్లన్న తెలిపారు.రెడ్డి సామాజిక వర్గానికి చెందిన ఓటర్లు సుమారు 12,530 మంది మాత్రమే ఉన్నప్పటికీ.. బీసీల మధ్య విభేదాలను సృష్టించడం ద్వారా రెడ్డి రాజకీయ నాయకత్వం ప్రయోజనం పొందుతోందని ఆరోపించారు.

‘బీసీల బలం బీసీలకే తెలియడం లేదు’

బీసీ నాయకులు ఇకనైనా తమ ఓటు బలాన్ని గుర్తించాలని మల్లన్న పిలుపునిచ్చారు. హనుమంతుడికి తన బలం తెలియనట్లే.. బీసీలకు కూడా తమ రాజకీయ బలం తెలియడం లేదన్నారు. బీసీలు ఐక్యంగా ఉంటే రాష్ట్ర రాజకీయాలను మార్చే శక్తి బీసీలకు ఉందని పేర్కొన్నారు.

**2028లో బీసీల జెండా ఎగరాలి**

2028 అసెంబ్లీ ఎన్నికల్లో మహేశ్వరం, ఎల్బీనగర్, పరిగి, తాండూరు సహా ‘సర్జికల్ స్ట్రైక్-59’లో గుర్తించిన నియోజకవర్గాల్లో బీసీల రాజకీయ ఆధిపత్యాన్ని స్థాపించడమే తెలంగాణ రాజ్యాధికార పార్టీ లక్ష్యమని మల్లన్న స్పష్టం చేశారు.

బీసీల కోసం ఏర్పడిన తెలంగాణ రాజ్యాధికార పార్టీలో ప్రజలు భాగస్వాములు కావాలని, ఆన్‌లైన్ ద్వారా పార్టీ సభ్యత్వం తీసుకోవాలని మల్లన్న కోరారు.



## ఫోన్‌లో తిట్టినా.. బెదిరించినా కేసే!
### తెరచిత్రాలు కూడా సాక్ష్యాలే.. జాగ్రత్తగా ఉండాలని పోలీసుల సూచన

**హైదరాబాద్, ఆగస్టు 17 (హైదరాబాద్ పల్స్ ప్రతినిధి):** ఆవేశంలో చేసే ఒక్క ఫోన్‌కాల్.. కోపంతో పంపే ఒక్క సందేశం.. జీవితంలో పెద్ద సమస్యలకు కారణమయ్యే అవకాశం ఉందని పోలీసులు హెచ్చరిస్తున్నారు. ఫోన్‌లో దూషించడం, బెదిరించడం, మహిళలను అసభ్య పదజాలంతో వేధించడం, వరుసగా కాల్స్ చేయడం వంటి చర్యలపై చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేస్తున్నారు.ప్రస్తుత చట్టాల ప్రకారం ఫోన్‌కాల్స్, సందేశాలు, స్వర సందేశాలు, సంభాషణలకు సంబంధించిన తెరచిత్రాలు, కాల్ వివరాలు వంటి ఎలక్ట్రానిక్ ఆధారాలు దర్యాప్తులో కీలకంగా మారుతున్నాయి. బాధితులు ఇలాంటి ఆధారాలను భద్రపరచి పోలీసులకు ఫిర్యాదు చేస్తే దర్యాప్తులో వాటిని పరిశీలించే అవకాశం ఉంటుంది.




**బెదిరింపులకు శిక్ష**

భారతీయ న్యాయ సంహితలోని సంబంధిత నిబంధనల ప్రకారం ఒక వ్యక్తిని చంపుతానని లేదా హాని చేస్తానని బెదిరించడం నేరంగా పరిగణించబడుతుంది. నేర తీవ్రతను బట్టి జైలు శిక్షతో పాటు జరిమానా కూడా విధించే అవకాశం ఉంది. మహిళలను అవమానించేలా మాటలు మాట్లాడటం, సంకేతాలు చేయడం లేదా వారి గౌరవానికి భంగం కలిగించే విధంగా ప్రవర్తించడం కూడా నేరమే. మహిళలపై దాడి లేదా బలప్రయోగం వంటి చర్యలకు పాల్పడితే మరింత కఠినమైన శిక్షలు ఎదుర్కోవాల్సి ఉంటుంది.

**సందేశాలు.. స్వర సందేశాలపైనా నిఘా**

వాట్సాప్ వంటి సామాజిక మాధ్యమాల ద్వారా అసభ్యకరమైన సందేశాలు పంపడం, పదేపదే కాల్స్ చేసి వేధించడం, లైంగిక స్వభావం ఉన్న విషయాలను పంపడం లేదా పంచుకోవడం వంటి చర్యలు కూడా చట్టపరమైన సమస్యలకు దారితీయవచ్చు. నేర స్వభావాన్ని బట్టి సమాచార సాంకేతిక చట్టంలోని నిబంధనలు కూడా వర్తించే అవకాశం ఉంది.

**ఆధారాలను భద్రపరచాలి**

ఎవరైనా ఫోన్ ద్వారా వేధించినా, బెదిరించినా బాధితులు సంబంధిత కాల్ వివరాలు, స్వర సందేశాలు, సందేశాలు, సంభాషణల తెరచిత్రాలు వంటి ఆధారాలను తొలగించకుండా భద్రపరచుకోవాలి. అనంతరం పోలీసులను సంప్రదించి ఫిర్యాదు చేయాలి.సైబర్ నేరాలకు సంబంధించిన ఫిర్యాదులను అధికారిక సైబర్ నేరాల ఫిర్యాదు వ్యవస్థ ద్వారా కూడా నమోదు చేయవచ్చు. అవసరమైతే స్థానిక పోలీసులను లేదా న్యాయ నిపుణులను సంప్రదించాలని అధికారులు సూచిస్తున్నారు.డిజిటల్ మాధ్యమాలను ఉపయోగించేటప్పుడు సంయమనం పాటించాలని, ఆవేశంలో చేసే మాటలు లేదా పంపే సందేశాలు భవిష్యత్తులో చట్టపరమైన ఇబ్బందులకు దారితీయవచ్చని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

# ముత్యాలమ్మ బోనాల్లో దళితులపై వివక్ష ఆరోపణలు.!

## బూరుగుపాడు లో తీవ్ర చర్చ

**హైదరాబాద్ పల్స్, ఆగస్టు 17, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి :** మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం బూరుగుపాడు గ్రామంలో ముత్యాలమ్మ తల్లి బోనాల పండుగ సందర్భంగా దళితులపై వివక్ష చూపారన్న ఆరోపణలు తీవ్ర చర్చకు దారితీశాయి. గ్రామంలో ఆదివారం నిర్వహించిన బోనాల ఉత్సవాల్లో దళితులు అమ్మవారికి బోనాలు సమర్పించుకునే సమయంలో మేళాలు ఏర్పాటు చేసి పంపించకుండా అడ్డంకులు సృష్టించారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ సందర్భంగా నల్ల సురేష్, ఆదిమల్ల సైదులు.. మాట్లాడుతూ,గ్రామంలో ముత్యాలమ్మ తల్లి దర్శనానికి ముందుగా బీసీ వర్గాల భక్తులు వెళ్లడం, అనంతరం దళితవాడలకు చెందిన ప్రజలు అమ్మవారిని దర్శించుకుని బోనాలు సమర్పించుకోవడం ఆనవాయితీగా కొనసాగుతోందని గ్రామస్థులు చెబుతున్నారు. అయితే ఈసారి బోనాల ఊరేగింపు సమయంలో దళితుల కోసం మేళాలు పంపించకపోవడంతో వివాదం తలెత్తినట్లు తెలుస్తోంది. గ్రామ సర్పంచ్ చిర్రా వీరభద్రం, ఉప సర్పంచ్ కొత్త ఉపేందర్ ఆధ్వర్యంలో గ్రామ పాలకవర్గం వ్యవహరించిన తీరుపై దళితవాడల




ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. గత సర్పంచ్ ఎన్నికల సమయంలో దళితవాడలకు చెందిన కొంతమంది కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వడాన్ని దృష్టిలో పెట్టుకుని తమపై కక్షపూరితంగా వ్యవహరించారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ముత్యాలమ్మ తల్లి బోనాల పండుగ అనేది గ్రామ ప్రజలందరినీ ఏకం చేసే ఆధ్యాత్మిక, సామాజిక వేడుక కాగా, అదే పండుగలో ఒక వర్గానికి చెందిన ప్రజలను అవమానించారనే ఆరోపణలు రావడం పట్ల పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అమ్మవారి పండుగలో కులవివక్షకు తావులేకుండా ప్రతి ఒక్కరికీ సమాన గౌరవం కల్పించాల్సిన బాధ్యత గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులపై ఉందని గ్రామస్థులు పేర్కొంటున్నారు. మేళాలు లేకపోయినా దళితులే స్వయంగా ఏర్పాట్లు చేసుకుని ముత్యాలమ్మ తల్లికి బోనాలు సమర్పించుకున్నట్లు తెలుస్తోంది. దీంతో ఘటన గ్రామంలో మరింత చర్చనీయాంశంగా మారింది. ఒకవైపు గ్రామంలో సామాజిక సమానత్వం, ఐక్యత గురించి మాట్లాడుతుండగా.. మరోవైపు పండుగ సమయంలోనే వివక్షకు సంబంధించిన ఆరోపణలు రావడం పట్ల స్థానికులు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. ఈ వ్యవహారంపై సంబంధిత అధికారులు సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని, ఆరోపణలు నిజమని తేలితే బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని దళితవాడల ప్రజలు కోరుతున్నారు. భవిష్యత్తులో గ్రామ పండుగలు, జాతరలు, సామాజిక కార్యక్రమాల్లో కులవివక్షకు తావులేకుండా అన్ని వర్గాలకు సమాన ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. పండుగలు ప్రజలను కలపాలి.. కులాల మధ్య చిచ్చు పెట్టకూడదని గ్రామంలోని వివిధ కుల సంఘాల ప్రతినిధులు అభిప్రాయపడుతున్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనపై అన్ని వర్గాల పెద్దలు స్పందించి, గ్రామంలో నెలకొన్న అసంతృప్తిని తొలగించి సామరస్య వాతావరణాన్ని నెలకొల్పేందుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పలువురు కోరుతున్నారు.

# రేవంత్.. దమ్ముంటే నా పేరు చెప్పి మాట్లాడు: హరీశ్‌రావు

## తనపై పరోక్ష ఆరోపణలు చేస్తున్నారని ముఖ్యమంత్రిపై మాజీ మంత్రి విమర్శలు.

**హైదరాబాద్, ఆగస్టు 17 (హైదరాబాద్ పల్స్ ప్రతినిధి):** కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అక్రమాలను ఆధారాలతో సహా బయటపెడుతున్నందుకే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తనపై రాజకీయ కక్ష సాధింపునకు పాల్పడుతున్నారని మాజీ మంత్రి, భారత రాష్ట్ర సమితి శాసనసభాపక్ష ఉపనేత హరీశ్‌రావు ఆరోపించారు. ముఖ్యమంత్రికి ధైర్యం ఉంటే తన పేరును నేరుగా ప్రస్తావించి మాట్లాడాలని సవాల్ చేశారు.

సోమవారం తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడిన హరీశ్‌రావు.. తన పేరు ప్రస్తావిస్తే వెంటనే న్యాయపరమైన నోటీసులు పంపేందుకు సిద్ధంగా ఉన్నానన్నారు. తనపై పరోక్షంగా ఆరోపణలు చేయడం సరికాదని అన్నారు.తెలంగాణ




ఉద్యమ సమయంలో తాను అనేక కేసులు ఎదుర్కొన్నానని, జైలు జీవితం గడిపానని హరీశ్‌రావు తెలిపారు. ఉద్యమంలో ఎమ్మెల్యే పదవులను సైతం లెక్కచేయకుండా పోరాడామని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడటంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కీలక పాత్ర పోషించారని అన్నారు.

**సంక్షేమ పథకాలపై విమర్శలు**

కల్యాణలక్ష్మి పథకం అమలులో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని హరీశ్‌రావు విమర్శించారు. రాష్ట్రంలో కల్యాణలక్ష్మి దరఖాస్తులు పెద్ద సంఖ్యలో పెండింగ్‌లో ఉన్నాయని ఆరోపించారు. కొత్త రేషన్ కార్డుల విషయంలోనూ ప్రభుత్వం పేదలను ఇబ్బందులకు గురిచేస్తోందని అన్నారు.ఉద్యోగుల ఆరోగ్య పథకం అమలులోనూ సమస్యలు ఉన్నాయని, ఉద్యోగులు, జర్నలిస్టులు, పోలీసులకు వైద్య సేవలు సక్రమంగా అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**కార్పొరేషన్లకు నిధులపై ప్రశ్నలు**

రాష్ట్రంలోని వివిధ సంక్షేమ కార్పొరేషన్లకు భారీగా నిధులు కేటాయించినట్లు ప్రభుత్వం చెబుతున్నప్పటికీ, వాటిలో చాలా తక్కువ మొత్తమే ఖర్చు చేశారని హరీశ్‌రావు ఆరోపించారు. దళితులు, గిరిజనులు, వెనుకబడిన వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం మరింత ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు.తనపై వ్యక్తిగతంగా దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించిన హరీశ్‌రావు.. తనపై చేసిన ఆరోపణలకు ఆధారాలు ఉంటే ముఖ్యమంత్రి వాటిని బయటపెట్టాలని సవాల్ చేశారు. తనపై, తెలంగాణ ఉద్యమంపై మాట్లాడే నైతిక అర్హత రేవంత్‌రెడ్డికి లేదని వ్యాఖ్యానించారు.

# సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ఆవిష్కరణ సభను విజయవంతం చేయండి

**సర్వాయిపాపన్న మోకుదెబ్బ గౌడ సంఘం రాష్ట్ర వ్యవస్థపాక అధ్యక్షులు జక్కే వీరాస్వామి గౌడ్**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 17, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలోని శ్రీ చండిక - సోమేశ్వర ఆలయాన్ని సందర్శించి అనంతరం మీడియాతో జక్కె వీరస్వామి గౌడ్ మాట్లాడుతూ... మంగళవారం సాయంత్రం 4 గంటలకు నగరం నడిబొడ్డున సచివాలయం ఎదురుగా జరగబోయే సర్దార్ సర్వాయి పాపన్న 376 వ జయంతి రోజున తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా సర్దార్ సర్వాయి పాపన్న కాస్య విగ్రహ ఆవిష్కరణ సభను విజయవంతం చేయాలని సర్వాయిపాపన్న మోకుదెబ్బ గౌడ సంఘం రాష్ట్ర వ్యవస్థపాక అధ్యక్షులు జక్కే వీరాస్వామి గౌడ్ పిలుపు నిచ్చారు. గత 25 ఏళ్లుగా సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం నగరం నడిబొడ్డున హుస్సేన్ సాగర్ తీరంలో కాస్య విగ్రహం ప్రతిష్టించాలని వివిధ రూపాల్లో పోరాటాలు చేస్తేనే ప్రభుత్వం పాలకులకు గుర్తించి నేటికి పాపన్న విగ్రహం నెలకొల్పటం హర్షనియమని రాబోయే రోజుల్లో




కుడా ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి పలు సమస్యలు సాదించుకోవాలని వీరస్వామి గౌడ్ అన్నారు. ఈ సభలో కుడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు గీత వృత్తి దారుల సమస్యలపై స్పందిస్తారనే నమ్మకం ఉందని ఆశభావం వ్యక్తం చేసారు గత మూడు సంవత్సరాలు గా గీత వృత్తిదారుల ఎక్సగ్రెషియా పెండింగ్ లో ఉందని ఈ సభలో విడుదల చేయాలని అలాగే జనగామ జిల్లాకు సర్వాయిపాపన్న పేరు పెట్టాలని అలాగే 50ఏళ్ళు నిండిన గీత వృత్తి దారులకు పెన్షన్ మంజూరు చేయాలని చెట్టు మీది కెళ్ళి పడ్డ గీత వృత్తి దారులకు సదరం సటిఫికెట్ సులభ తరం చేసి 10వేల ఎక్సగ్రెషియా ను 2లక్షలకు పెంచాలని 5 లక్షలది 6లక్షలు చేయాలని చనిపోయిన కుటుంబాలకు 5లక్షలు ఇచ్చేది 10లక్షలకు పెంచాలని గతంలో చెట్టుమిది కెళ్లి పడ్డావారికి తక్షణ సహాయం క్రింద 10వేలు చనిపోతే 25వేలు కార్పొరేషన్ ద్వారా ఇచ్చేదని ఆది తిరిగి పునరుద్దరిశీచాలని వీరస్వామి గౌడ్ అన్నారు ఈయొక్క విగ్రహావిష్కరణ సభకు ముఖ్యఅతిధులుగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్ గౌడ్, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మాజీ మంత్రులు, ఏమ్మెల్యేలు, ఎంపీలు వస్తున్నారని ఈ సభను విజయవంతం చేయాలని వీరస్వామి గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భైరి విశ్వనాథం గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నశ్రీ బిక్షపతి గౌడ్, రాష్ట్ర కోశాధికారి రెగటి నాగరాజు గౌడ్, తది తరులు పాల్గొన్నారు.

# భువనగిరిలో సంస్కృతికి ప్రతిబింబంగా బంజారా తీజ్ ఉత్సవాలు

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 17, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** భువనగిరి పట్టణంలో బంజారా తీజ్ ఉత్సవాలను ఉత్సాహంగా జరుపుకున్నారు. తీజ్ అనేది కేవలం పండుగే కాదు, బంజారా స్త్రీల ఐక్యతకు, సంస్కృతికి ప్రతీక.ఈ కార్యక్రమానికి భువనగిరి పట్టణ మున్సిపల్ చైర్మన్ తంగాళ్లపల్లి శ్రీవాణి రవి కుమార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ... "బంజారా సంస్కృతి, సంప్రదాయాలు మన తెలంగాణ గుర్తింపులో బాగంగా ప్రభుత్వం గిరిజన సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేస్తుంది. యువత తమ సంస్కృతిని కొనసాగించాలి" అని పిలుపునిచ్చారు. ఇలాంటి ఉత్సవాలు యువతకు తమ మూలాలను గుర్తు చేస్తాయి అని అన్నారు. సంప్రదాయ నృత్యాలు, వస్త్రధారణ ద్వారా బంజారా సంస్కృతి కొత్త తరానికి చేరువవుతుంది అని అన్నారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో బంజారా యువతులు నృత్యాలు చేసి వాతావరణాన్ని ఉత్సాహభరితంగా మార్చారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ




మెంబర్ తంగాళ్ళపల్లి రవి కుమార్, 3వ వార్డు కౌన్సిలర్ పి.వెంకటేష్, కాంగ్రెస్ నాయకులు అవుశెట్టి పాండు సతీష్ మరియు బంజారా నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేకు సంబంధించిన పిఆర్ఓ పై పూర్తి స్థాయి విచారణ జరిపించాలి

**విచారణ జరిపించకపోతే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆలయ ఈఓ కార్యాలయాన్ని ముట్టడిస్తాం**

**యాదగిరిగుట్ట బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్రే వెంకటయ్య**




**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 17, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : యాదాద్రి భువనగిరి జిల్లా:**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో దర్శనానికి సంబంధించిన పుస్తకాల వ్యవహారంపై బీఆర్ఎస్ పార్టీ నేతలు ఆలయ అధికారులను సూటిగా ప్రశ్నించారు. యాదగిరిగుట్ట బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం మీడియాతో యాదగిరిగుట్ట బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్రే వెంకటయ్య మాట్లాడుతూ...ఆలయ అధికారుల వద్ద ఉండాల్సిన దర్శనానికి సంబంధించిన పుస్తకాలు ఎమ్మెల్యే పీఏ కారులో, అలాగే దర్శనాలు చేయించే వ్యక్తులకు సంబంధించిన బైకుల్లో ఉన్నాయని బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు.వెంటనే ఆ పుస్తకాలను ఆలయ అధికారులు వెనక్కి తీసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ యాదగిరిగుట్ట మండల అధ్యక్షుడు కర్రే వెంకటయ్య డిమాండ్ చేశారు.పుస్తకాలను వెంటనే ఆలయ అధికారుల ఆధీనంలోకి తీసుకోకపోతే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆలయ ఈఓ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు.ఈ వ్యవహారంపై ఆలయ అధికారులు స్పష్టత ఇవ్వాలని బీఆర్ఎస్ నేతలు డిమాండ్ చేశారు.యాదగిరిగుట్ట దేవస్థానంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేకు చెందిన పిఆర్వోలు అవినీతికి పాల్పడుతూ దేవస్థానం ఆదాయానికి గండి కోడుతున్నారని విమర్శించారు.ప్రోటోకాల్ దర్శనాలు చేయించే ఎమ్మెల్యేకి సంబంధించిన పిఆర్ఓ లు రోజుకు 50 వేలకు పైగానే సంపాదిస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు.ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యతో పాటు షాడో ఎమ్మెల్యేగా ఓ వ్యక్తి ఉంటూ ఈ పిఆర్వోల దంద నిర్వహిస్తున్నారని తెలిపారు. యాదగిరిగుట్ట దేవస్థానం పాలకమండలి ఆదేశాలను అమలు చేస్తున్న ఓ ప్రోటోకాల్ ఉద్యోగిని కాంగ్రెస్ పార్టీ పిఆర్వో చెప్తే వినడం లేదంటూ అన్న ప్రసాద విభాగానికి ఆకస్మతుగా బదిలీ చేయడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రోటోకాల్ పిఆర్వోను టికెట్ కొనుగోలు చేయాలి అని అన్నందుకు ఆ ఉద్యోగిని బదిలీ చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. ఆలయ ఈవో సంబంధిత ఉద్యోగికి అండగా నిలవాల్సింది పోయి బదిలీ చేయడం ఏమిటన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత యాదగిరి కొండ పైన ఎమ్మెల్యే సంబంధించిన పిఆర్వోలు అవినీతి అక్రమాలకు పాల్పడుతూ అక్రమ సంపాదనకు అలవాటు పడ్డారని ఆరోపించారు.ఇప్పటికైనా వైటిడి పాలకమండలి చైర్మన్ సభ్యులు ఆలయ ఈవో ఎమ్మెల్యే కు సంబంధించిన పిఆర్ఓ పై పూర్తి స్థాయి విచారణ చేసి ప్రోటోకాల్ ఉద్యోగిపై దుర్భాషలాడిన ఆ షాడో ఎమ్మెల్యేను సంబంధిత పిఆర్ఓ లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో నాయకులు గంజి సూర్యనారాయణ, భీమగాని, నరసింహ గౌడ్, కంసాని స్వామి, కొన్యాల నరసింహారెడ్డి, శారాజి రాజేష్ పాల్గొన్నారు.

# భువనగిరిలో ఎస్ఐఆర్ ఫేజ్-2 సన్నాహక సమావేశం

**సమావేశంలో పాల్గొన్న ఉమ్మడి నల్లగొండ జిల్లా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు**




**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 17, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** భువనగిరి పట్టణంలోని న్యూ వివేర కన్వెన్షన్ హాల్‌లో ఉమ్మడి నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ఐఆర్ ఫేజ్-2 సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి నటరాజన్ మీనాక్షి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సమావేశంలో ఎస్ఐఆర్ ఫేజ్-2 ప్రక్రియపై కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలు, పార్టీ శ్రేణుల సమన్వయం తదితర అంశాలపై చర్చించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి, ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇన్‌చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, వేముల వీరేశం, ఉత్తమ్ పద్మావతి, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మందుల సామేల్, బాలు నాయక్, బత్తుల లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.ఎస్ఐఆర్ ఫేజ్-2లో అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటర్ జాబితాలో ఉండేలా, ఎలాంటి అర్హత కలిగిన ఓటరు నష్టపోకుండా పార్టీ శ్రేణులు అప్రమత్తంగా పనిచేయాలని సమావేశంలో సూచించారు.

Edited, Published and Owned by Konadoddi Naveen Kumar and Printed at Srinith Publications Falcon Printing Press #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. And Published from #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. Editor's Konadoddi Naveen Kumar, Dr.Tadhkal Rahul Kumar Reg. No.TEL-TEL/2023/12249. Email.HyderabadPulse23@gmail.com, Web:www.HyderabadPulse.com, Cell: +91-94406 53413, +91-9989834020.